జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, డిసెంబర్ 2024







జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 14, డిసెంబర్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## కల్తీ నెయ్యిపై రంగంలోకి సిట్

- టీటీడీ ఈఓతో సిట్ భేటీ
- ఫైళ్ల పరిశీలన
- 'మహానాడు' ఎఫెక్ట్




(సుబ్బు)

తిరుపతి: తిరుమల లడ్డులో కల్తీ జరిగిన ఆరోపణపై విచారిస్తున్న సిట్ తాజాగా టీటీడీ ఈఓ శ్యామలరావుతో భేటీ అయింది. సిట్ అధికారులు ఈఓతో సుదీర్ఘంగా చర్చించారు. ఆ మేరకు తిరుమలకు ఏఆర్ డెయిరీ నుంచి వచ్చిన నెయ్యి ట్యాంకర్లు, వాటిలో టీటీడీ తిరస్కరించిన ట్యాంకర్ల సంఖ్య, ల్యాబ్ రిపోర్టు, టీటీడీ రాసిన లేఖకు స్పందించి ఎన్‌డీడీబీ ఇచ్చిన నివేదిక వివరాలను సిట్ అడిగి తీసుకుంది. కాగా ఉదయం నుంచే టీటీడీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నుంచి, కీలకమైన ఫైళ్లను అధికారులు ఈఓ బంగ్లాకు తీసుకువెళ్లినట్లు చెబుతున్నారు. కాగా ఏఆర్ డెయిరీ నుంచి వచ్చిన నెయ్యికి సంబంధించి, ఎన్‌డీడీబీ ఇచ్చిన నివేదికపై మహానాడులో 'పంది కొవ్వు లేదు..

మిగతా.. 9లో

## రాష్ట్రం దిశ దశ మార్చేందుకే..

# 'స్వర్ణాంధ్ర-2047'



- తెలుగు జాతిని అగ్రపథాన నిలపడమే ఏకైక లక్ష్యం
- రాష్ట్ర జాతీయ ఉత్పత్తి 2.4 ట్రిలియన్ డాలర్లు..,
- తలసరి ఆదాయం 42 వేల డాలర్లు.. 2047 నాటికి లక్ష్యాలు
- అగ్రిటెక్ విధానాలతో రైతులకు న్యాయం చేస్తాం
- పరిశ్రమలు ఎక్కడొచ్చినా భాగస్వాములుగా స్థానిక రైతులు
- క్లీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దాలని సంకల్పం
- విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు
- అధికారం-అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి
- 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు
- రేపటి నుంచి ఆంధ్రా వ్యాలీ ఓ సక్సెస్ స్టోరీ అవుతుంది
- సంకల్ప సిద్ధికి ప్రజలంతా చేతులు కలపాలి
- రాష్ట్రాభివృద్ధికి సుస్థిర ప్రభుత్వం అవసరం
- విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి చంద్రాబాబు

విజయవాడ,మహానాడు:

ఆంధ్రప్రదేశ్ దశ దిశను మార్చేలా స్వర్ణాంధ్ర - 2047 విజన్‌ను ఆవిష్కరించడం జరిగిందని, ప్రపంచంలోని తెలుగు జాతిని ఉన్నత స్థానంలో నిలపడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో బీజం పడిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తూ విజన్ డాక్యుమెంట్ తీసుకురావడం తమ అకుంఠిత దీక్షకు నిదర్శనమని అన్నారు.

ఈ మహాసంకల్పంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. చారిత్రక సమావేశానికి




హాజరైన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మనందరం గర్వపడే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని అన్నారు. 2047లో మనం వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరపుకుంటామని, ఆ నాటికి భారతదేశం అగ్రదేశంగా మారాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ - 2047ను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రం కూడా ఒక స్పష్టమైన లక్ష్యంతో స్వర్ణాంధ్ర-2047ను విజన్ డాక్యుమెంట్ రూపొందించుకోవడం జరిగిందన్నారు.

### విజన్-2020 స్ఫూర్తి

తెలుగు నేల ఔనత్యానికి, తెలుగు జాతి మేధో సంపత్తికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిపెట్టిన విజన్-2020 స్ఫూర్తితో మరో గొప్ప దార్శనిక డాక్యుమెంట్ స్వర్ణాంధ్ర-2047 ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం వేదికగా జరిగింది. పది సూత్రాల వృద్ధి సోపానాలతో విలువైన విజన్ సాక్షాత్కరించింది. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి-ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశల్లో సమగ్ర సాంకేతికత మార్గదర్శక సూత్రాల నవపథం ఆవిష్కృతమైంది.

ఆవిష్కరణ సభకు ముందుగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రితో కలిసి వివిధ రంగాల్లో సాధికారత దిశగా అడుగులు వేస్తున్న మహిళలు, విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం మేడూరు గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ మహిళా రైతును పలకరించారు. వినూత్న విధానాలను అనుసరిస్తూ సంపద సృష్టిలో భాగస్వాములు అవుతున్న వారి స్టాళ్లను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వాములైన వివిధ రంగాలకు చెందిన వారు తమ మనోగతాన్ని ముఖ్యమంత్రితో పంచుకున్నారు. కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర - 2047 ఏవీని ప్రదర్శించారు. అనంతరం స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి,

మిగతా.. 2లో



# 6 నెలలు..20 విజయాలు!

(అన్వేష్)

ఐదేళ్ల ధ్వంసరచనతో అధ:పాతాళానికి చేరిన ఆంధ్ర రాష్ట్రాన్ని..తన ఆరు నెలల ఎన్డీయే పాలనలో ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టిస్తున్న వైనం ఆశ్చర్యపరుస్తోంది. అప్పులు-అరాచకాలు-అప నమ్మకంతో నిండిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టండంతోపాటు... ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలలో ప్రధానైన వాటిని, ఆరునెలల కాలంలోనే అమలుచేస్తున్న చంద్రబాబునాయుడు సర్కారుకు జనం హారతి పడుతోంది. గూగుల్ వంటి పెద్ద సంస్థలు రాష్ట్రంలో కాలుపెడుతున్న పరిస్థితి. అమరావతి మళ్లీ పరుగులు తీస్తున్న వైనం. ఇవన్నీ ప్రజలకు ఒక భరోసా. ఒక విశ్వాసం కల్పిస్తున్నాయి. ఈ ఆరునెలల కాలంలో ఎన్డీఏ సర్కారు సాధించిన విజయాలను ఓసారి పరిశీలిస్తే..

- చంద్రబాబు ప్రభుత్వం పింఛను ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు 1వ తేదీనే ఇళ్ల వద్ద ఇవ్వడం జరుగుతోంది. ఏడాదికి రూ.33 వేల కోట్లు, ఐదేళ్ళల్లో రూ.1.60 లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు. ఇది దేశంలోనే రికార్డ్. గత జగన్ ప్రభుత్వం మొదటి 4 నెలల్లో పింఛన్లు రూ.250 పెంచడం తప్ప మరే ఇతర నవరత్న హామీలను అమలు చేయలేదు.
- 198 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతోంది.
- దీపం-2 కింద ఇప్పటికే 50 లక్షలకు పైగా ఉచిత గ్యాస్ సిలిండర్ల బుక్ చేసుకున్నారు.
- రూ.861 కోట్లతో రోడ్ల మరమ్మత్తుల పనులు ప్రారంభం. సంక్రాంతిలోగా రోడ్ల నిర్మాణం పూర్తి.
- ఉచిత ఇసుక సరఫరా వల్ల 125 వృత్తులు, వ్యాపారాలకు చేయూత.
- తక్కువ ధరకే నాణ్యమైన మద్యం సరఫరా. మద్యం మాఫియా ఆట కట్.
- ప్రజారాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరానికి రూ.12 వేల కోట్లు కేంద్రం నిధుల సాధన 8.రూ.4,500 కోట్లతో 13 వేల పంచాయితీల్లో 30 వేల పనులు జరుగుతున్నాయి. సంక్రాంతి నాటికి పూర్తి,
- డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ 9 నియామకాలు, 6100 పోలీసు ఉద్యోగ నియామకాలకు చర్యలు.
- యాభైకి పైగా జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమల రాకతో 4.60 లక్షలకు పైగా పెట్టుబడులు, తద్వారా 5 లక్షల మందికి ప్రత్యక్షంగా
- ఉద్యోగావకాశాలు రానున్నాయి. 11. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి

మిగతా.. 3లో

## జనం ప్రాణం పోయింది.. అయినా కేసు పెట్టొద్దా?

- సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ అరెస్టవలేదా?
- అర్జున్‌కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నేత నాకు బంధువు.
- అల్లు అర్జున్ భార్య మాకు బంధువు
- ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏముండదు



- వాళ్లు ప్రత్యేకంగా దేశం కోసం చేసింది ఏం లేదు
- సినిమా కోసం పైసలు పెట్టారు పైసలు సంపాదించారు.
- మేము కేసు పెట్టకపోతే, పెట్టలేదని మమ్మల్ని అడగరా?
- ఆజ్ తక్ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ అరెస్ట్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించి హీరో అల్లు అర్జున్ అరెస్టుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సూటిగా, నిర్మొహమాటంగా స్పందించారు. అల్లు అర్జున్ మామ తనకు బంధువేనన్నారు. "తప్పు చేసిన వారిని అరెస్టు చేయవద్దా? సినిమా వాళ్లకు, రాజకీయ

మిగతా.. 2లో



## అల్లు అర్జున్‌కు హైకోర్టు బెయిల్

- పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదు
- అర్జున్ న్యాయవాది నిరంజన్ రెడ్డి
- జైలు సూపరింటెండెంట్‌కు రూ.50 వేల సొంత పూచీకత్తు సమర్పించాలని హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,మహానాడు:


అల్లు అర్జున్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. కోర్టు 4 వారాల మధ్యంతర బెయిల్ ఇచ్చింది. సంధ్య థియేటర్ ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. అతనికి గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. నాంపల్లి కోర్టు నటుడికి 14 రోజుల రిమాండ్ విధించింది.

మిగతా.. 2లో



ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు

9లో



కేటీఆర్ అరెస్టుకు రైట్ రైట్

9లో



ప్రమాదానికి సంబంధం లేని వ్యక్తిని బాధ్యుడిని చేయడం సరికాదు

3లో



వికసిత భారత్‌లో ఏపీ మొదటి స్థానంలో నిలవాలి

4లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, డిసెంబర్ 2024

# రాష్ట్రం దిశ దశ మార్చేందుకే.. 'స్వర్ణాంధ్ర-2047'

(మొదటిపేజీ తరువాయి..)

ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. డాక్యుమెంట్‌పై సంతకాలు చేసి, బృహత్కర కార్యాచరణకు శ్రీకారం చుట్టారు.

### స్పష్టమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నాం

తాను 1978 నుంచి అనేక ఎన్నికల్లో పోటీచేశాను కానీ, 93 శాతం సక్సెస్ రేటు, 57 శాతం ఓటు బదిలీని 2024 ఎన్నికల్లో మాత్రమే చూశానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ సభలో అన్నారు. పవన్ కళ్యాణ్ వంటి మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. పాలన చేపట్టాక చూస్తుంటే మా ఊహలకన్న ఎక్కువ విధ్వంసం జరిగిందని తెలిసిందన్నారు. గాడితప్పిన పరిపాలనను చక్కదిద్దుకుంటూ ముందుకెళుతున్నామని అన్నారు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం మూడువేల డాలర్ల కంటే తక్కువగా ఉందని, 2047 నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లుకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ ప్రాంతానికి వెళ్లినప్పుడల్లా మేమందరం రాళ్లు మాత్రమే చూశామని.. మీరు మాత్రం అందులో ఒక విజన్ చూశారని పవన్‌కళ్యాణ్ ఎప్పుడూ అంటుంటారని గుర్తు చేశారు. ఆ రోజు తాను అక్కడ ఒక సింగపూర్‌ను, దుబాయ్‌ను చూశానని.. న్యూయార్క్ వంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయకూడదనే ఆలోచన చేసి, ముందుకెళ్లాను అని చెప్పారు.

### ముందుచూపు వల్లే హైదరాబాద్ ముందుంది

ఆనాడు చేసిన విజన్, పునాది కారణంగా హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే రాష్ట్రంగా తయారైందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. "1997లో 14 టాస్క్‌ఫోర్స్‌లు వేశాం. గంటల తరబడి కూర్చున్నాం. దేశంలో తొలిసారి ఓ విజన్ డాక్యుమెంట్‌ను తయారుచేశాం. విజన్-2020ను 1999, జనవరి 26న ఆవిష్కరించాం. దాని ఫలితాలను ఈ రోజు చూస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఇదేవిధంగా స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారమవుతుందని, అందుకు మీరందరూ ప్రత్యక్ష సాక్షులు కావాలని కోరుకుంటున్నానని చెప్పారు.

విజన్ డాక్యుమెంట్ ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలంటూ మేము ఒక పిలుపునిస్తే ఏకంగా 17 లక్షల మంది ఆన్‌లైన్లో తమ అభిప్రాయాలు తెలియజేశారని వివరించారు. 4.50 లక్షల మంది పాఠశాల విద్యార్థులు, 38 వేల మంది కళాశాల విద్యార్థులు విజన్‌పై నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలు వెల్లడించారని, పారిశ్రామికవేత్తలు, నీతి ఆయోగ్, ఇంకా పలు సంస్థల సభ్యులతో దీనిపై సమీక్ష చేసి, అందరం కలిసి ఈ విజన్ డాక్యుమెంట్‌ను తయారుచేశామని వివరించారు.

### తెలుగుజాతికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ఎన్‌టీఆర్

ఇలాంటి శుభసందర్భంలో నందమూరి తారకరామారావు గారిని ఒకసారి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. తెలుగుజాతికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్‌టీఆర్ అని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలుచేసి దేశ ఆర్థిక స్థితిని మార్చిన వ్యక్తి తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప వారసత్వం మన దగ్గర ఉందన్నారు.

1995లో మొదటిసారి ముఖ్యమంత్రి అయ్యానని, ప్రజల జీవితాల్లో వెలుగులు రావాలంటే, జీవన ప్రమాణాలు పెరగాలంటే సంస్కరణలు తప్పవని ఆనాడే భావించానని.. కఠిన నిర్ణయాలు తీసుకున్నామని గుర్తుచేశారు. దేశ భవిష్యత్ కూడా మార్చే శక్తి ఓ పబ్లిక్ పాలసీకి ఉంటుందని పేర్కొన్నారు. ఆనాడు ఐటీని ప్రమోట్ చేయడం వల్ల నేడు అమెరికాతో పాటు అన్ని దేశాల్లో అత్యధిక తలసరి ఆదాయాన్ని తెలుగుబిడ్డలు సంపాదిస్తున్నారని వివరించారు.

ఇండియన్స్ ఇప్పటికే గ్లోబల్ లీడర్స్ అయ్యారని, గ్లోబల్ సిటిజన్స్ అయ్యే పరిస్థితికి వచ్చారని చెప్పారు. వివిధ దేశాల ప్రభుత్వాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ రాజ్యంలో కూడా మనవాళ్లే ముందున్నారని అన్నారు. 18 ఏళ్ల దొమ్మరాజు గుకేష్ అతి చిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్ కావడం తెలుగుజాతి సత్తాకు ప్రతీకన్నారు.

### జీరో పావర్టీకి అత్యంత ప్రాధాన్యం

మన దగ్గర మెరికల్లాంటి యువత ఉన్నారని.. తిరుగులేని మానవవనరులు, సహజ వనరులు, నదులు, సముద్రతీరం ఉన్నాయని.. వీటన్నింటినీ సక్రమంగా ఉపయోగించుకుంటే ఏదైనా సాధ్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ ఉండాలనే లక్ష్యంతో పది సూత్రాలతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు స్పష్టం చేశారు. సమాజమే దేవాలయం.. పేదలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్‌టీఆర్.. ఆ స్ఫూర్తితోనే నేడు జీరో పావర్టీ కోసం సంకల్పించామని వివరించారు.

పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీ 4) విధానం ద్వారా నిరుపేదలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు కృషిచేయడం జరుగుతుందని వివరించారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త రావాలనేది తన సంకల్పమని చెప్పారు. 2047 నాటికి ఇది తప్పక నెరవేరుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే దిశగా కృషిచేస్తున్నామని, ఇందుకు పాలసీలు తెస్తున్నట్లు వివరించారు.

మంచి పరిశ్రమలు, ఎంఎస్‌ఎం ఈలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాపులేషన్ మేనేజ్ మెంట్‌పై దృష్టిసారించి, రాష్ట్రంలో నాలెడ్జ్ సొసైటీని తయారు చేసుకోవాల్సిన అవసరముందని పునరుద్ఘాటించారు. అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందేలా అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని పేర్కొన్నారు.

### నదుల అనుసంధానంతో కరువు తలెత్తదు

తెలుగుదేశం పార్టీ చేసిన కృషివల్ల నీళ్లు సమృద్ధిగా ఉండే పరిస్థితి వచ్చిందని, ఈ ఏడాది భగవంతుడు కరుణించాడని ముఖ్యమంత్రి అన్నారు. ఈ రోజు అన్ని రిజర్వాయర్లలో దాదాపు 750 టీఎంసీల నీళ్లు ఉన్నాయంటే అది తెలుగుదేశం పార్టీ ఆలోచనా విధాన ఫలితమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పట్టిసీమ తరహాలో నదుల అనుసంధానం వల్ల కరువు అనే మాటరాదన్నారు. గోదావరి నుంచి పెన్నా వరకు నీళ్లు తీసుకెళ్లే అంశంపై ఎన్‌డీఏ ప్రభుత్వం ఆలోచన చేస్తోందని.. బనకచర్ల వరకు తీసుకెళ్లగలిగితే రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందే పరిస్థితి వస్తుందన్నారు. మరోవైపు గోదావరి, వంశధార అనుసంధానంపైనా ఆలోచిస్తున్నామని, ఇదే జరిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదని, దక్షిణ భారతంలోనే మనం నెంబర్‌వన్ రాష్ట్రంగా మారే పరిస్థితి వస్తుందని వివరించారు. అందుకే నీటి భద్రతకు విజన్ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీళ్లు ఇవ్వాలని సంకల్పించామని తెలిపారు. రైతులను రాజు చేయాలనేది ఎన్‌డీఏ ప్రభుత్వం లక్ష్యమని, పంట ఉత్పత్తులకు విలువను జోడిస్తే రైతుకు మెరుగైన ఆదాయం వస్తుందని తెలిపారు.

అగ్రి టెక్ విధానాలతో రైతులకు న్యాయం చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సంకల్పించామని, అన్ని వాహనాలను ఈవీ వాహనాలుగా తయారు చేయాలని చూస్తున్నట్టు తెలిపారు. కరెంటు ఛార్జీల్లో ఆప్టిమైజేషన్ తీసుకురావాలని చూస్తున్నామని, గతేడాది 5 రూపాయల 19 పైసలుగా ఉన్న ప్రొక్యూర్‌మెంట్ సగటు వ్యయాన్ని ఈ ఏడాదికి నాలుగు రూపాయల 80 పైసలకు తగ్గించామని, ఇంకా తగ్గించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

**స్వర్ణాంధ్ర-2047లో భాగస్వాములు అవ్వండి**

**2047 నాటికి 2.4 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల రాష్ట్ర జాతీయ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల తలసరి ఆదాయం 42 వేల అమెరికన్ డాలర్లకు చేరుకుంటుదన్నారు. ఈ విజన్ ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలని.. ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని.. రాష్ట్రాన్ని దేశంలో నెంబర్‌వన్‌గా నిలపడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.**

**ఇప్పటివరకు అందరం సిలికాన్ వ్యాలీ గురించి మాట్లాడామని, రేపటి నుంచి ఆంధ్రా వ్యాలీ ఓ సక్సెస్ స్టోరీ అవుతుందని చెప్పారు. ఇచ్ఛాపురం నుంచి మంత్రాలయం వరకు ప్రతి ప్రాంతాన్నీ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సుస్థిర ప్రభుత్వం ఉండాలని చెప్పారు. తనను నమ్మిన తెలుగు జాతిని పైకి తీసుకురావాలన్న ఏకైక లక్ష్యంతోనే తాను పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.**

### అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యం

వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగం, టెక్.. ఇలా దేనికి సంబంధించిన ఉత్పత్తి అయినా ప్రపంచ మార్కెట్లో పోటీపడేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తామని ముఖ్యమంత్రి అన్నారు. స్వచ్ఛాంధ్ర మన జీవితంలో భాగం కావాలని, స్వచ్ఛమైన రాష్ట్రంతో పాటు స్వచ్ఛమైన ఆలోచనలూ ముఖ్యమని పేర్కొన్నారు. ఆలోచనలు కలుషితమైతే వాతావరణం కూడా కలుషితమవుతుందని పేర్కొన్నారు.

డేటా భవిష్యత్‌లో గొప్ప సంపద అని పేర్కొన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని పనిచేయగలిగితే మన ఉత్పాదకత పెరుగుతుందని, సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. వీటన్నింటినీ సాకారం చేసేందుకు విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు తీసుకొచ్చామని వివరించారు. జాబ్ ఫస్ట్ విధానంతో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ, ఎంఎస్‌ఎంఈ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, సెమీ కండక్టర్ పాలసీ, ప్రైవేటు పార్కు పాలసీ, క్లీన్ ఎనర్జీ పాలసీ, డ్రోన్ పాలసీ, డేటా సెంటర్ పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, టూరిజం పాలసీలను తీసుకొచ్చామని వివరించారు.

త్వరలో పర్యాటకానికి కొత్త ఊపు వస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కనీసం 20 నుంచి 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రావాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నట్టు చెప్పారు. 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో విజన్ డాక్యుమెంట్ తయారు చేశామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో అధికార వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశంతో 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు పెడుతున్నామని తెలిపారు. వీటివల్ల 5 లక్షల మందికి ఉపాధి వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ వల్ల రాష్ట్రం ఎనర్జీ హబ్‌గా తయారవుతుందని, ఇందులో 10 లక్షల కోట్లు పెట్టుబడులు రావాలని, 7 లక్షల 50 వేల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు వివరించారు. అమరావతి నిర్మాణంలో భాగస్వాములవుతూ ప్రభుత్వాన్ని నమ్మి 33 వేల ఎకరాలు భూమి రైతులు ఇచ్చిన ఘనత అమరావతి రైతులదని పేర్కొన్నారు.

రైతులు గత అయిదేళ్లు బాధపడ్డారని, వారిపై కేసులను విత్‌డ్రా చేయడమే కాకుండా పాలసీలను పునరుద్ధరించి ఆ రైతులను అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఎక్కడైనా పరిశ్రమలు వస్తే రైతులను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ అమలుకు సమగ్ర రోడ్ మ్యాప్ తయారు చేశామని తెలిపారు.

# జనం ప్రాణం పోయింది.. అయినా కేసు పెట్టొద్దా?

(మొదటిపేజీ తరువాయి..)

నాయకులకు ప్రత్యేక చట్టాలుండవు. అయనా వాళ్లు ప్రత్యేకంగా దేశానికి చేసిందేమీ లేదు. సినిమా కోసం డబ్బులు పెట్టారు. మళ్లీ డబ్బులు సంపాదించుకున్నార"ంటూ నిర్మొహమాటంగా, నిజాయితీగా మాట్లాడిన సీఎం రేవంత్.. ఆజ్‌తక్ ఇంటర్వ్యూలో ఇంకా ఏమన్నారంటే..

రేవంత్ బన్నీ అరెస్టుపై ఢిల్లీలో ఇండియా టుడే సదస్సులో సీఎం రేవంత్ స్పందించారు.

భారతదేశంలో సల్మాన్ ఖాన్ సంజయ్‌దత్‌లు ఎందుకు అరెస్ట్ అయ్యారు. దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉంది. దానికి అనుగుణంగానే చట్టం పనిచేస్తుంది. అల్లు అర్జున్ అరెస్టు చేశామంటున్నారు.. అక్కడ మహిళ చనిపోయింది. ఆమె కొడుకు ఇంకా జీవన్మరణ సమస్యతో బాధపడుతున్నాడు. ఘటనపై క్రిమినల్ కేసు బుక్ అయింది.

పది రోజుల తర్వాత పోలీసులు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు.

జనం ప్రాణం పోయింది అయినా కేసు పెట్టొద్దా? ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏముండదు. కారులో వచ్చి సినిమా చూసి వెళ్తే ఎటువంటి సమస్య ఉండకపోయేది. కానీ కారులోంచి బయటికి వచ్చి చేతులుపి హడావిడి చేశారు. దాంతో జనం పెద్ద ఎత్తున ఎగబడ్డారు కంట్రోల్ కాలేదు. అందుకే అల్లు అర్జున్ ను ఈ కేసులో A- 11గా పోలీసులు పెట్టారు.

అక్కడ మహిళ ప్రాణం పోయింది ఎవరు బాధ్యులు? నాకు చిన్నప్పటినుంచి అల్లు అర్జున్ తెలుసు. అతనికి నేను తెలుసు. అల్లు అర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ నేత. అల్లు అర్జున్ కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నేత నాకు బంధువు. అల్లు అర్జున్ భార్య మాకు బంధువు. హెూం శాఖ నా వద్ద ఉంది, ఈ కేసుకు సంబంధించినటువంటి రిపోర్ట్ నాకు తెలుసు. చనిపోయిన మహిళ కొడుకు ఇంకా కోమాలో ఉన్నాడు. సినిమా కోసం పైసలు పెట్టారు పైసలు సంపాదించారు. వాళ్లు ప్రత్యేకంగా దేశం కోసం చేసింది ఏం లేదు. నా ఫేవరెట్ హీరో కృష్ణ.. ఆయన ఇప్పుడు లేరు ఇప్పుడు నేనే స్టార్ను. నాకే ఫాన్స్ ఉంటారు. ఉండాలి కూడా. కేసు పెట్టకపోతే మమ్మల్ని అడగరా?:

'ఈ దేశంలో సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ అరెస్టవలేదా? పుష్ప 2 బెనిఫిట్ షోకు మేమే పర్మిషన్ ఇచ్చాం. సరైన ఏర్పాట్లు లేకుండా ఆయనే థియేటర్ కు వచ్చాడు. కారెక్కి నమస్కారం చేస్తూ ర్యాలీ చేశారు. ఒక మహిళ చనిపోయింది. ఓ బాబు చావు బతుకుల్లో ఉన్నాడు. దీనిపై మేము కేసు పెట్టకపోతే, పెట్టలేదని మమ్మల్ని అడగరా?' అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

# అల్లు అర్జున్‌కు హైకోర్టు బెయిల్

(మొదటిపేజీ తరువాయి..)

తనపై చిక్కడపల్లిలో నమోదైన కేసును కొట్టివేయాలంటూ అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు జరిగాయి. క్వాష్ పిటిషన్ అత్యవసరమేమీ కాదని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి హైకోర్టును కోరారు.

వాదనల అనంతరం అల్లు అర్జున్‌కు హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్‌కు రూ.50 వేల సొంత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. అర్ణబ్ గోస్వామి కేసులో బాంబే కోర్టు తీర్పు ఆధారంగా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును ఆశ్రయించాలని సూచించింది. అంతేగాకుండా, ఈ కేసులో సంధ్యా థియేటర్ యాజమాన్యానికి కూడా ఇదే తీర్పు వర్తిస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది.

అనంతరం క్వాష్ పిటిషన్ పై విచారణను రెండు వారాలకు వాయిదా వేసిన హైకోర్టు... మధ్యంతర బెయిల్ పై విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టుకు వెళ్లాలని అల్లు అర్జున్ కు సూచించింది. అల్లు అర్జున్ ప్రతిసారి తన సినిమా విడుదల రోజు థియేటర్‌కు వెళతారని ఆయన తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. ఇప్పుడు కూడా సంధ్య థియేటర్ యాజమాన్యం, నిర్మాత, పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. అల్లు అర్జున్ థియేటర్ మొదటి అంతస్తులో కూర్చున్నారని హైకోర్టుకు తెలిపారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడమంటే వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే అన్నారు. అతనిని అరెస్ట్ చేసినందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదన్నారు. అక్కడున్న పోలీసులు కూడా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఆసక్తి చూపించారన్నారు.

చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గోదావరి పుష్కరాలు జరిగిన సందర్భంలో జరిగిన తొక్కిసలాటలో చాలామంది చనిపోయారని న్యాయవాది నిజంజన్‌రెడ్డి కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఆ సమయంలో చంద్రబాబునాయుడు అక్కడే ఉన్నారని గుర్తు చేశారు.

# అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం

◆ **ఎక్స్ వేదికగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,మహానాడు:** రాష్ట్రంలో సినీ తారలను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారనేది అల్లు అర్జున్ అరెస్ట్ ద్వారా మరోసారి నిరూపితమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అల్లు అర్జున్ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాష్ట్రంలోని సినీ నటులను టార్గెట్ చేస్తున్నారనడానికి ఈ అరెస్ట్ నిదర్శనమన్నారు.

అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని, అసమంజసమైనదని విమర్శించారు. సంధ్య థియేటర్ ప్రీమియర్ షోకు సంబంధించి నిర్వాహకులు ముందుగానే అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా చెబుతున్నారని, కాబట్టి ఈ అరెస్ట్ ఉద్దేశపూర్వకమేనని అర్థమవుతోందన్నారు. శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలని, దానిని పక్కన పెట్టి ఒకరిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్నారు.









# ఈ మేధావులు తమ బిడ్డలను అడవుల్లోకి పంపించరేం?



మొన్న ములుగు అడవుల్లో పోలీస్ కాల్పుల్లో చనిపోయిన వాళ్లలో, ప్రొఫెసర్ నాగేశ్వర్ గారి పిల్లలు.. ప్రొఫెసర్ హరగోపాల్ పిల్లలు.. గద్దరన్న పిల్లలు ( ప్రొఫెసర్ సాయిబాబా గారు ఈ మధ్యనే కన్ను మూసారు వారి ఆశయం నెరవేరిందా?) దేవరాజు మహారాజు గారి పిల్లలు.. వర వరరావు పిల్లలు, ప్రొఫెసర్ కాశీం పిల్లలు ఎవ్వరు లేరే?! ఈ నక్సల్ తయారు చేసే ప్రొఫెసర్స్, వాళ్లకు వకాల్తా, మద్దత్తు ఇచ్చే మీడియా జర్నలిస్టులు, ఎవరు కూడా తమ పిల్లలకు తుపాకీ ఇచ్చి అడవులకు పంపరే?

ఇక్కడ నిత్యం విప్లవ గీతాలు పాడుతూ, ఆ కాలం చెల్లిన విప్లవొద్యమ సిద్ధాంతం గురించి యూనివర్సిటీ లలో ప్రచారం చేస్తూ ఆ యువ రక్తంలో భావోద్వేగాలు రేపి,, వాళ్ళ చదువులు, వారి జీవితాలు, ఎటు కాకుండా చేస్తూ వాళ్లకు ఏ నలభై యాభై ఏళ్ల తరువాత అసలు సత్యం అర్ధం అయ్యేసరికి వారి విలువైన యవ్వనం, ఖర్చు అయ్యి అటు కుటుంబాలతో దూరం అయి ఇటు సమాజానికి ఉపయోగ పడలేక, అటు ప్రభుత్వాలతో వేటాడ బడుతూ ఎటు దారి లేక గత్యంతరం లేని పరిస్థితిలో అడవుల్లోనే జీవితాలు తెల్లారి పోవడమో, రోగాలా బారిన పడి బతుకు చాలించడం లేకపోతె, వృద్ధాప్యంలో ఇళ్లకు చేరి శేష జీవితం నిస్సారంగా, కుటుంబ సభ్యుల పై ఆధారపడి గడపడం చూస్తుంటే జాలి కలుగుతుంది.

సిద్ధాంత పరంగా వాళ్ళను వ్యతిరేకించె వాళ్ళు కూడా వీళ్ళని చూసి జాలిపడాల్సిందే,. కొంతమంది ఇలాంటి కాల్పుల్లో చనిపోవడం చూస్తుంటే బాధ వేస్తుంది, అసలు ఈ నవీన యుగం లొ ఇంకా ఇలాంటి తుపాకీ గొట్టం తో రాజ్యాధికారం సాధ్యమయ్యే పనేనా అని, ప్రపంచంలో ఇప్పుడు ఒక నలభై యాభై ఏళ్ల చరిత్ర అధ్యయనం చెస్తే అర్ధం కావడం లేదా ఈ ప్రొఫెసర్స్ ముసుగులో ఉన్న అర్బన్ నక్సల్ మేధావులకు?

మన కళ్ళ ముందే విఫలం అయిన శ్రీలంక తమిళ ఈలం అనబడ్డ దేశ విభజన కోసం %ూఞజు% కీ నాయకుడు ప్రభాకరణన్ తాను తుపాకీ పట్టడమే కాదు తన కొడుక్కి కూడా తుపాకీ ఇచ్చి పోరాటానికి పంపాడు. తుపాకీ ఉగ్రవాదం,నేర్పిన వాళ్ళు 12 ఏళ్ల చిన్న పిల్లల కు తుపాకీ ఇచ్చి, మేడలో సైనేడ్ క్యాప్సుల్ ధరించి శ్రీలంక సైన్యం తో పోరాడినంత సేపు పోరాడి తీరా సైన్యానికి చిక్కితే మేడలో ఉండే సైనేడ్ క్యాప్సల్ కొరికి నిముషాల్లో చనిపోయేవాళ్లు, నడుముకు బెల్ట్ బాంబులు కట్టుకుని తిరిగే వారు.

అలాంటి వేర్పాటు వాదం ఆ దేశ అధ్యక్షుణ్ణి కూడా చంపారు. అయినా వాళ్ళు కోరిన తమిళ ప్రత్యేక రాజ్యం సాధ్యం అయిందా, వాళ్ళు నలభై ఏళ్లు పోరాడి ఓడిపోయి వేలాది మంది చనిపోయి అటు దేశ ఆర్థిక పరస్థితి దెబ్బతిని, ఉద్యమం ముగిసింది కాని ఎం సాధించారు, దేశం ఏంతో నష్టపోయింది ఆ నష్టం ఇప్పుడు ఉన్న తరం వాళ్ళు భరించాలి కదా ,, ఇక , మనదేశంలోనే ఇలాంటి ఉద్యమాలు మొదలువ్వడం ముగిసిపోవడం ఎన్నో చూసాము.

ఆ మార్క్స్ సిద్ధాంతం, నక్సల్ సిద్ధాంతాలు పుట్టిన సమయంలో ఉన్నట్టు ఇప్పుడు ప్రపంచంలో, ఇటు మన దేశంలో అప్పటి పరిస్థితి ఉందా,, బీదరికం మొత్తం పోయింది అని చెప్పడం లేదు, కానీ ఈ ముప్పై ఏళ్లల్లో బీదరికం తగ్గు ముఖం పట్టింది అనేది ఖాయం,, బీదలు మధ్యతరగతి కీ చేరారు. చేయగలిగే వాళ్లకు పని దొరుకుతుంది,,కాకుకుంటే నాకు ఇదే పని కావాలి.

ఆ పని అయితేనే చేస్తాం అని అనుకునే వారికీ మాత్రం పని దొరకడం కష్టం,,, బూర్జవా,,, పెట్టుబడి దారు, ఫాసిస్ట్ లాంటి కమ్యూనిస్ట్ డైలాగ్స్ కీ మాత్రం విలువ లేదు,, చైనా ఆ పనికిమాలిన సిద్ధాంతం వదిలేసాక ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహించడం తోనే అభివృద్ధి సాధించి ఇవ్వాళ్ళ ప్రపంచంలో రెండో ఆర్థిక శక్తిగా ఎదిగింది, చైనా ని చూడాలంటే మావో తర్వాత చైనాని చూడాలి.

మరి ఈ దేశంలో నక్సలైట్ల తయారీ పరిశ్రమ ఇప్పటికైనా మూసేయండి,, ప్రొఫెసర్లరా, అనవసరంగా మనుషుల ప్రణాలు పణంగా పెట్టి మీ ఆస్తులు, పెంచుకోవడం,, మీరు మీ కుటుంబాలు మాత్రం నీడ పట్టున హాయిగా జీవిస్తూ మంది పిల్లల జీవితాలతో ఆడుకోవడం ఆపేయండి.

**- రవికుమార్**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శనివారం 14, డిసెంబర్ 2024

డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడేపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||
శనివారం 14, డిసెంబర్ 2024

## ప్రమాదానికి సంబంధం లేని వ్యక్తిని

# బాధ్యుడిని చేయడం సరికాదు

- సినీ హీరో అల్లు అర్జున్ అరెస్టు విషయం తెలిసి చాలా బాధనిపించింది
- ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదు
- పుష్ప సినిమా తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లాగా, అల్లు అర్జున్ పాన్ ఇండియాన్ సూపర్ స్టార్ లా ఎదిగారు
- ప్రభుత్వం అనుమతి ఇచ్చిన బెనిఫిట్ షోకు తన నిర్మాతలు ఆహ్వానిస్తే వెళ్లిన అల్లు అర్జున్
- సినిమా చూడడానికి వచ్చిన వ్యక్తి తొక్కిసలాటలో మరణించడం బాధాకరం
- ప్రాణం విలువ అపారమే అయినప్పటికీ, ప్రమాదంలో మరణించిన వ్యక్తికి సినిమా యూనిట్ నష్టపరిహారాన్ని ప్రకటించింది
- అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం వెనుక కుట్ర కోణం ఏమైనా ఉందా? జగన్మోహన్ రెడ్డి గతంలో ఇదే విధంగా వ్యవహరించేవారు
- నన్ను కూడా గతంలో శుక్రవారం నాడే జగన్మోహన్ రెడ్డి అరెస్టు చేయించారు
- యాక్సిడెంట్ కేసులో పదేళ్లపాటు ఇప్పటివరకు ఎక్కడైనా శిక్ష పడిందా?, ఇప్పుడు పడుతుందన్నది నా ఉద్దేశం కాదు
- నాన్ బెయిలబుల్ సెక్షన్ లను పెట్టినప్పటికీ, అల్లు అర్జున్ కు బెయిల్ లభిస్తుంది
- ఈరోజు కాకపోతే... రేపు కచ్చితంగా బెయిల్ లభించడం ఖాయం
- ఈ సంఘటనపై ఫిర్యాదు చేసిన వ్యక్తి కూడా ఇది సమంజసం కాదని భావించి ... తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు
- ఇటువంటి కేసులలో సినీ హీరోలను ఇరికిస్తే ప్రజల్లోకి చెడు సందేశం వెళ్లే అవకాశం ఉంది
- తక్షణమే తెలంగాణ ముఖ్యమంత్రి ఈ తప్పును సరి చేయాలి
- ప్రభావతికి ముందస్తు బెయిల్ నిరాకరణ
- సునీల్ కుమార్‌ను విచారిస్తున్నట్లుగా మీడియాలో చూశాను
- తప్పు చేసిన సునీల్ కుమార్, సునీల్ నాయక్, ప్రభావతి లను శిక్షించాలి
- ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి, ఉండి శాసనసభ్యుడు రఘురామకృష్ణం రాజు

**ఉండి, మహానాడు:**

తొక్కిసలాటతో ఎటువంటి సంబంధం లేని వ్యక్తి, ఆ సంఘటనకు బాధ్యుడిని చేయడం సరికాదని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి, ఉండి శాసన సభ్యుడు రఘురామ కృష్ణం రాజు అన్నారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... పుష్ప 2 బెన్ ఫిట్ షో ప్రదర్శిస్తున్న సినిమా థియేటర్లో జరిగిన తొక్కిసలాటకు సినీ హీరో అల్లు అర్జున్ ని బాధ్యుడిని చేయటం, ఆయన్ని అరెస్టు చేయడం ఎంత మాత్రం కరెక్టు కాదన్నారు. శుక్రవారం అల్లు అర్జున్ అరెస్టు చేయడం వెనుక ఏమైనా మోడస్ ఆఫరెండ్ ఉందా? అన్న అనుమానాన్ని రఘురామకృష్ణంరాజు వ్యక్తం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి నన్ను ఇలాగే అరెస్టు చేశారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ఎవరినైనా అరెస్టు చేయడానికి ఇదే విధానాన్ని అవలంబించే వారన్నారు.

అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన విషయం తనకు ఆలస్యంగా తెలిసిందని రఘురామకృష్ణం రాజు వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల, అల్లు అర్జున్ అరెస్టు విషయం ఆలస్యంగా తెలిసిందన్నారు. విషయం తెలిసిన వెంటనే చాలా బాధనిపించిందని... ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదని పేర్కొన్నారు. ఎందుకంటే, అల్లు అర్జున్ నటుడు మాత్రమేనని సినిమా నిర్మాత కాదని గుర్తు చేశారు. తన



సినిమా యూనిట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతి మేరకు బెనిఫిట్ షో వేస్తున్నామని ఆయన్ని ఆహ్వానిస్తే అక్కడకు వెళ్లారన్నారు.

పుష్ప సినిమా తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లాగా... అల్లు అర్జున్ కూడా పాన్ ఇండియా సూపర్ స్టార్ గా ఎదిగారని పేర్కొన్నారు. దానికి తగ్గట్టుగానే ఆయనకు ఫ్యాన్ బేస్ ఉంటుందని... అటువంటి ఫ్యాన్ బేస్ కలిగిన సినిమా హీరో అక్కడకు వెళ్తున్నప్పుడు కట్టుదిట్టమైన భద్రత చర్యలను తీసుకోవాలన్నారు. ఆక్సిడెంట్ ఈజ్ ఆక్సిడెంట్... అందుకే దాన్ని ఆక్సిడెంట్ అని అంటారని, ఆక్సిడెంట్, ఇన్సిడెంట్ డిఫరెంట్ అని పేర్కొన్నారు. అల్లు అర్జున్ సినిమాను తిలకించడానికి వచ్చి తొక్కిసలాటలో ఒక వ్యక్తి మరణించడం చాలా బాధాకరమని రఘురామకృష్ణంరాజు ఆవేదన వ్యక్తం చేశారు.

దానికి సినిమా యూనిట్ కూడా స్పందించి, తక్షణమే నష్టపరిహారాన్ని ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రాణం విలువ అపారమని పేర్కొన్న ఆయన.. ప్రమాదం జరిగినప్పుడు వ్యక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. అయితే యాక్సిడెంట్ కు సంబంధం లేని వ్యక్తిని ఆ సంఘటనకు బాధ్యుడిని చేయడం కరెక్ట్ కాదని అన్నారు.

బెనిఫిట్ షోకు ప్రభుత్వం బెన్ పిట్ షో పర్మిషన్ ఇచ్చినప్పుడు, ఒక హీరోను సినిమా యూనిట్ పిలిచినప్పుడు పోలీస్ అప్రూవల్ ఉండి ఉంటుందని, పోలీస్ పర్మిషన్ ఇచ్చి ఉంటారని అల్లు అర్జున్ తో సహా ఎవరైనా అనుకుంటారని రఘురామ కృష్ణంరాజు అన్నారు.

### ఆక్సిడెంట్ కేసులలో ఇప్పటివరకు పదేళ్ల శిక్ష పడిందా?

ఆక్సిడెంట్ కేసులలో ఇప్పటివరకు ఎక్కడైనా పదేళ్ల శిక్ష పడిందా? ప్రశ్నించిన రఘురామకృష్ణంరాజు, ఇప్పుడు పడు తుందనేది నా ఉద్దేశం కాదని తెలిపారు. మానవ తప్పిదానికి కొంతమంది సోషల్ మీడియాలో అల్లు అర్జున్ కు 10 సంవత్సరాల శిక్ష పడుతుందని పేర్కొనడం హాస్యాస్పదంగా అనిపించిందన్నారు. అల్లు అర్జున్ పై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినప్పటికీ, ఆయనకు వెంటనే బెయిల్ లభిస్తుందని రఘురామ కృష్ణంరాజు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ రకంగా సినిమా హీరోలపై కేసులు నమోదు చేయడం వల్ల సినిమా హీరోలు ప్రజల్లోకి వచ్చేందుకు భయ పడే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

అల్లు అర్జున్ అరెస్టు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లి జరిగిందా?, లేకపోతే ఆయనకు తెలియకుండానే జరిగిందా?? అన్న అనుమానాన్ని వ్యక్తం ఆయన, వెంటనే అల్లు అర్జున్ ని విడుదల చేయాలని ఇది పబ్లిక్ డిమాండ్ అని పేర్కొన్నారు. అల్లు అర్జున్ కోసమే జనం మరింతగా వచ్చారని పేర్కొనడం కరెక్ట్ కాదని, రాష్ట్ర ప్రభుత్వం బెన్ ఫిట్ షో కి అనుమతి ఇవ్వడం వల్ల సినిమా చూడడానికి వచ్చారని ఎందుకు అనుకోకూడదని ప్రశ్నించారు. అలా అనుకుంటే బాధ్యులు ఇంకా వేరే వారవుతారని పేర్కొన్నారు.

ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తి కూడా ఇది సమంజసం కాదని భావించి తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నట్టు తెలిసిందని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ఈ కేసు ఎత్తివేయాలని మీడియా ముఖంగా కోరుతున్నానని తెలిపారు. ఈ కేసులో విజ్ఞత ప్రదర్శించాలన్న ఆయన, ఇటువంటి కేసులలో సినిమా హీరోలను అరెస్టు చేస్తే ప్రజలకు చెడు సందేశం వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈ తప్పును మిత్రుడు రేవంత్ రెడ్డి సరి చేస్తారని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

ఈ కేసులో అల్లు అర్జున్‌కు వెంటనే బెయిల్ దొరుకు తుందని, అందులో నాకు ఎటువంటి సందేహం లేదని చెప్పారు. పుష్ప 2 సూపర్ డూపర్ హిట్ అయి 1000 కోట్ల రూపాయల కలెక్షన్లను వసూలు చేసినట్లుగా తెలిసిందని, దీని వల్ల అల్లు అర్జున్‌కు ఏమైనా నరఘోష తలిగిందేమోనని సందేహాన్ని వ్యక్తం చేశారు. డోంట్ బాదర్ అల్లు అర్జున్ అని చెప్పారు.

### ప్రభావతి ముందస్తు బెయిల్ నిరాకరణ

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరెంటెండెంట్ ప్రభావతి దాఖలు చేస్తున్న ముందస్తు బెయిల్ న్యాయస్థానం తిరస్కరించిందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. కస్టోడియల్ టార్చర్ కేసులో అప్పటి సిఐడి చీఫ్ సునీల్ కుమార్ ప్రభావంతో ప్రభావతి తప్పుడు వైద్య నివేదికను రూపొందిం చారన్నారు. పీవీ సునీల్ కుమార్‌ని కూడా ఈ కేసులో విచారిస్తు న్నట్లుగా మీడియాలో చూశానని తెలిపారు. పివి సునీల్ కుమార్, సునీల్ నాయక్, ప్రభావతి ఒంటి తప్పు చేసిన వారిని శిక్షించాలన్న రఘురామ కృష్ణంరాజు, సినిమా థియేటర్లో జరిగిన తొక్కిసలాటకు హీరోను బాధ్యున్ని చేయడం కరెక్ట్ కాద న్నారు. అయితే ఈ సంఘటన జరిగింది తెలంగాణ రాష్ట్రం లోనని ఆయన పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డిపై సుప్రీం కోర్టులో నేను దాఖలు చేసిన కేసు జనవరి 10వ తేదీకి వాయిదా పడిందని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

## 6 నెలలు.. 20 విజయాలు!

(మొదటిపేజీ తరువాయి..)

- భూబకాసురుల నుండి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రూపకల్పన,
- డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, విపత్తు సాయం హెక్టారుకు రూ.10 వేల నుండి రూ.25 వేలకు పెంపు... 48 గంటల్లోనే ధాన్యం సేకరణ నిధులు రైతు ఖాతాల్లో జమ,
- గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం. ఐదుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు. నియంత్రణకు 'ఈగల్' టీమ్ ఏర్పాటు.
- కర్నూలులో హైకోర్టు బెంచ్ స్థాపనకు అసెంబ్లీ తీర్మానం... కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామికవాడల్లో రూ.25 వేల కోట్లు పెట్టుబడులు, 75 వేల మందికి ఉపాధి కల్పనకు కేంద్రం హామీ సాధన,
- విశాఖ రైల్వే జోన్‌కు 52 ఎకరాలు పూర్తి హక్కులతో కేటాయింపు. విశాఖ ఉక్కు పరిరక్షణ. విశాఖలో టీసీఎస్ డేటా సెంటర్ ద్వారా 10 వేల ఉద్యోగాలు,
- రాయలసీమ, ఉత్తరాంధ్రతో పాటు ప్రకాశం జిల్లాకు కేంద్రం నుండి ప్రత్యేక ప్యాకేజీ సాధన,
- బీసీ సంక్షేమానికి రూ.39 వేల కోట్లు బడ్జెట్లో కేటాయింపు.
- ఎస్సీ సంక్షేమానికి రూ.18 వేల కోట్లు బడ్జెట్లో కేటాయింపు,
- ఎస్టీ సంక్షేమానికి రూ.7.5 వేల కోట్లు బడ్జెట్లో కేటాయింపు.
- మైనారిటీ సంక్షేమానికి రూ.4 వేల కోట్లు బడ్జెట్లో కేటాయింపు.
- ఖజానా దివాలా తీసివున్నా ఆరు నెలల్లోనే 400కు పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి చంద్రన్న ప్రభుత్వం రికార్డు సృష్టించింది.
- ప్రతిపక్ష నేతగా జగన్ వైఫల్యం చెందారు. ఎన్డీఏ ప్రభుత్వం విజయవంతమైంది. జగన్ కుంభకోణాలు నుండి ప్రజాదృష్టి మళ్ళించడానికే ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు..

# మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి భూకబ్జా!

- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు
- అధిక ఫిర్యాదులు భూ కబ్జాల సమస్యలపైనే..
- వినతులు స్వీకరించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

**మంగళవారం, మహానాడు:**


వైసీపీ మూకలు చేసిన భూకబ్జాలు, ఆరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. వైసీపీ నాయకుల ఆరాచాకాలకు రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బాధితులే. శుక్రవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల కార్యక్రమంలో భూసమస్యలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి వినతులను స్వీకరించారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఫోన్లలో అధికారులతో మాట్లాడి వెంటనే అర్జీలను పరిష్కరించేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.

విద్యార్థిని(బాలిక) స్కూలుకు వెళ్లి రావడానికి దూరమౌతోందని మంత్రి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో సైకిల్ కొనుగోలు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. గుంటూరు జిల్లా, మంగళగిరికి చెందిన వి.పూర్ణచంద్రరావు అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ..మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తన భూమి అక్రమించడం వల్ల మిగతా వ్యవసాయ భూమిలో వర్షపు నీరు బయటకు వెళ్లే దారి లేక పంట నష్టం జరిగిందని గ్రీవెన్స్ లో ఆవేదన వ్యక్తం చేశారు.

- అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డి పల్లె మండలం, పందిళ్లపల్లి గ్రామానికి చెందిన కొమ్మెర గంగాధర అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తన గ్రామ పర్యటనలో తన ఇంటిపై తెలుగుదేశం జెండా కట్టినందుకు శ్రీకాంత్ రెడ్డి అనుచరులు తన పై రౌడీషీటర్ కేసు ఓపెన్ చేయించి ఐదేళ్లుగా తనను వేధింపులకు గురిచేశారని, తనపై ఉన్న రౌడీషీట్ ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.
- తిరుపతి జిల్లా, ఆర్.సి.పురం మండలం, చిత్తట్టూరు గ్రామానికి చెందిన పి.భూపతి అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ..తన తండ్రి నుంచి వచ్చిన భూమిని ఏ.హరిప్రసాద్, ఏ.నవీన్, ఏ.సతీష్, బి.కిరణ్, ఏ. అనిత. యం. ప్రసన్న అనే వ్యక్తులు తనను దౌర్జన్యంగా బెదరించి ఇంటిని కూలగొట్టి అక్రమంగా అక్రమించారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన కూడా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమిని అక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని విజ్ఞప్తి చేశారు.
- గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, నెక్కల్లు గ్రామానికి చెందిన యర్రమాసు సీతారత్నం అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ.. గర్నేటి సాంబశివరావు అనే వ్యక్తి తన వద్ద రూ.3 లక్షలు తీసుకొని ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అతని వద్ద నుంచి తనకు రావాల్సిన డబ్బులను ఇప్పించాలని కోరారు.
- చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, అల్లాగుంట గ్రామానికి చెందిన గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ..గ్రామంలోని ఎనిమిది సెంట్ల పోరంబోకు భూమిని వి.దానియేలు, వి.రవీంద్ర కుమార్ అనే వ్యక్తులు అక్రమించారు. వారినుంచి ఆ భూమిని విడిపించి పేదలకు ఇవ్వాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.
- అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం, దొర్లపూడి గ్రామానికి చెందిన బొల్లం వరహాలమ్మ అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ.. తనకు ఉన్న ఎకరా భూమిని కాకర గొంతెమ్మ అనే మహిళ బొల్లం శారదగా పేరు మార్చుకొని రెవిన్యూ అధికారులతో కుమ్మకై తన భూమిని అక్రమించారని ఫిర్యాదు చేసింది.
- నెల్లూరు జిల్లా ఉదయగిరి వరికుంటపాడు గ్రామానికి చెందిన కాకొల్లు రమణయ్య అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామానికి 2017-18లో మంజూరైన సీసీ రోడ్డును వైసీపీ ప్రభుత్వంలో వేయకుండా ఆపివేశారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన రోడ్లను తిరిగి పూర్తి చేయాలని కొరారు.
- పల్నాడు జిల్లా, నరసరావుపేటకు చెందిన ఎం.రంగారావు అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ నాయకులు అండతో మైనం లలిత కుమారి, మైనం ప్రవీణ్, మైనం సుమబిందు తన తండ్రి సంతకాన్ని ఫోర్జరీ చేసి అక్రమంగా భూమిని కబ్జా చేశారని, వారిపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు.
- ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, తోకపల్లి గ్రామానికి చెందిన ఎం.తిరుమలయ్య యాదవ్ అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. తనకు ఉన్న 50సెంట్ల భూమిని తహశీల్దార్ సహకారంతో అదే గ్రామానికి చెందిన నరాల కాశిరెడ్డి, చేతుల వెంకటేశ్వర్లు అనే వ్యక్తులు అక్రమంగా తన భూమిని అన్లైన్లో పేర్లు ఎక్కించుకొని భూమిని కబ్జా చేశారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.













4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, డిసెంబర్ 2024

## వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక సహాయం నిధులు

# రూ.1,800 కోట్లు విడుదల చేయండి...

- ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లు ఏపీ నుంచి ఇప్పించండి..
- ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టుల నిధుల వసూలు ఉత్తర్వులు ఉపసంహరించుకోండి.
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీ,మహానాడు:

రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా ఆయన వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి రావల్సిన గ్రాంటుపై చర్చించారు. పునర్విభజన చట్టంలో తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీకరించారని ఆయన గుర్తు చేశారు. 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించిన గ్రాంటును ఇప్పటి వరకు విడుదల చేయలేదని, నాలుగేళ్లకు కలిపి పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు..

రాష్ట్ర పునర్విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడిషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకు అయిన రూ.703.43 కోట్లను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని.. అందులో ఆంధ్రప్రదేశ్ వాటా రూ.408.49 కోట్లను తెలంగాణకు చెల్లించాల్సి ఉందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఆ మొత్తం చెల్లింపునకు ఆంధ్రప్రదేశ్ సమ్మతి తెలిపిందని, కేంద్ర హోం శాఖ సైతం ఆ మొత్తం తెలంగాణకు చెల్లించాలని ఏపీకి లేఖలు రాసిందని సీఎం వివరించారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ఆ మొత్తాన్ని తెలంగాణకు చెల్లించలేదని...ఆ రూ.408.49 కోట్లను వడ్డీతో సహా తెలంగాణకు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



విజ్ఞప్తి చేశారు.

విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి ఏకపక్షంగా రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర నిరసన తెలిపినా పట్టించుకోలేదని, ఈ విషయంపై మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులన్నింటిని 2014-15లో కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కేంద్ర ప్రభుత్వం కేటాయించిన విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పునర్విభజన చట్టంలోని జనాభా ప్రాతిపదికన ఆ మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ.495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు.

అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్‌కు తాము పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆ మొత్తాన్ని తెలంగాణకు సర్దుబాటు చేయడం లేదని, ఈ విషయంలో జోక్యం చేసుకొని తెలంగాణకు రావల్సిన నిధులు ఇప్పించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి భేటీ అయిన కార్యక్రమంలో ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మల్లు రవి, బలరాం నాయక్, ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ కడియం కావ్య, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పాల్గొన్నారు.

## కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి

- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

ఢిల్లీ,మహానాడు:

కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూలన వెనుక బడి ఉన్న పరిగి, కొడంగల్, చిట్లపల్లె, టేకల్ కోడ్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట్, మక్తల్ అభివృద్ధి చెందడంతో పాటు తాండూర్ సమీపంలోని సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమలు అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు. ఈ మార్గంతో వికారాబాద్ జంక్షన్ నుంచి కృష్ణా స్టేషన్ల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని తెలిపారు. కల్వకుర్తి-మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రిని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు-కందుకూరు-దేవరకొండ-చలకుర్తి-తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల-డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధానిస్తుందని సీఎం వివరించారు.

ఈ మార్గం నిర్మిస్తే సిమెంట్ పరిశ్రమలతో పాటు అటవీ



ఉత్పత్తుల విక్రయానికి ప్రయోజనం కలుగుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ మార్గంతో సికింద్రాబాద్, గుంటూరు, డోన్ సెక్షన్ల మధ్య అనుసంధానత కలిగి శ్రీశైలం వెళ్లే భక్తుల సులభతర ప్రయాణానికి అవకాశం కల్పిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. డోర్నకల్-మిర్యాలగూడ (పాపట పల్లి-జాన్ పహాడ్), డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు రైలు మార్గాలు ఖమ్మం జిల్లాలోని సారవంతమైన భూములు, చెరకు పరిశ్రమలు, గ్రానైట్ పరిశ్రమలు, సైబరియన్ వలస పక్షుల కేంద్రం, భారతదేశంలోని అతి పెద్ద బౌద్ధ స్థూపం, పాలేరు రిక్రియేషన్ ప్రాంతాల మీదుగా ఉన్నాయని సీఎం తెలిపారు.

ముఖ్యమంత్రి వెంట ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేశ్ షెట్కార్, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు.

## సీఎం నిర్దేశించిన లక్ష్యాలు సాధించేలా ప్రాజెక్టులు

- వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

విశాఖ, మహానాడు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ అభివృద్ధిపై దృష్టి పెట్టారని, ఆయన నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో జరిగే ప్రాజెక్టులు ఉండాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఛాంబర్ లో ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ప్రధానంగా విశాఖ అభివృద్ధి కోసం పర్యాటక శాఖతో సమన్వయం చేసుకుని, పర్యాటకులను ఆకర్షించే ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

భోగాపురం విమానాశ్రయాన్ని అనుసంధానం చేసేలా రహదారుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని, ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టులు అన్ని గుత్తేదారులకు నిర్దేశించిన గడువులోగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. అదే సమయంలో పనుల



నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితిల్లో రాజీ పడవద్దని సూచించారు. త్వరలో అన్ని ప్రాజెక్టులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, పరిశీలన చేస్తానని చెప్పారు. ప్లానింగ్ విభాగానికి వచ్చే లేఅవుట్లు, బిల్డింగ్ పర్మిషన్ల, చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ దరఖాస్తుల పరిశీలనలో ఆలస్యం వహించవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టబోయే సింగిల్ విండో విధానంపై దరఖాస్తుదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ రెండు విభాగాలకు చెందిన పలు అంశాలపై సమీక్ష చేశారు. ఈ సమీక్షలో చీఫ్ అర్బన్ ప్లానర్ వి.శిల్ప, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బాలరామరాజు పాల్గొన్నారు.

## వికసిత భారత్‌లో ఏపీ మొదటి స్థానంలో నిలవాలి

- రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం
- వ్యవస్థల బలోపేతంతో ప్రజలకు మేలు జరుగుతుంది
- భవిష్యత్‌ను అంచనా వేయడంలో సీఎం చంద్రబాబు దూరదృష్టి అద్భుతం
- గత ప్రభుత్వం చేసిన దుబారా ఖర్చులతో ప్రజా ఖజానా విచ్ఛిన్నం
- ప్రజలు అన్నీ గమనిస్తారు... సరైన సమయంలో సరైన తీర్పు ఇస్తారు
- శక్తి, సంపద, సమగ్రాభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం
- స్వర్ణ ఆంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్ సీఎం మార్క్
- ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్





విజయవాడ,మహానాడు:

స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని గిరిజన గ్రామాల్లో సకాలంలో వైద్య సదుపాయం అందక, డోలీల్లో రోగులను, బాలింతలను తీసుకొచ్చే పరిస్థితి ఉండటం బాధాకరమన్నారు. ఇటీవల కలెక్టర్ల సదస్సులో రాష్ట్రంలో ఇలాంటి గ్రామాలు 2,854 ఉన్నాయని అధికారులు చెప్పారన్నారు. అక్కడ సరైన రోడ్ల సదుపాయం, వైద్య సౌకర్యాలకు దాదాపు రూ. 3 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారన్నారు.

ఇంతటి కీలకమైన సమస్యను తీర్చడానికి ప్రభుత్వ ఖజానాలో తగినన్ని నిధులు లేవన్నారు. గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ కోసం రూ. 500 కోట్లు, సర్వే రాళ్ల పాతేందుకు రూ.1,200 కోట్లను దుబారా చేసిందన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం ఖర్చు చేసిన నిధులు మన దగ్గర ఉంటే కనీసం 1400 గిరిజన గ్రామాలకు రోడ్ల సదుపాయం, వైద్య సదుపాయాలు కల్పించే వీలుండేదన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో గిరిజన గ్రామాలకు మూడు దశల్లో రోడ్ల సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పడం ఆనందం కలిగించిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం నుంచి తిరిగి పుంజుకోవడానికి మనమంతా సమష్టిగా ముందుకు వెళ్లాలన్నారు... ఐశ్వర్యం, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ సాకారమే లక్ష్యంగా స్వర్ణ ఆంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు.

ట్విన్ టవర్స్ వంటి అద్భుతమైన కట్టడాలను నిర్మించడం చాలా కష్టమన్నారు. వాటిని కూల్చివేసేందుకు తీవ్రవాదులకు నిమిషాలే పట్టిందన్నారు. ఏ వ్యవస్థ అయినా, నిర్మాణాన్ని అయినా నిర్మించడం చాలా కష్టం. కూల్చేయడం తేలిక. గత ప్రభుత్వం కూల్చివేతలతో తన పాలనను మొదలుపెట్టి పూర్తిగా కూలిపోయిందన్నారు. అధికారులు వారి బలం వారే తెలుసుకోవాలన్నారు.

ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు మీ శక్తిని మీరు తెలుసుకోవాలి, వ్యవస్థలను గాడిలో పెట్టే కీలకమైన శక్తి ప్రభుత్వ కార్యనిర్వాహక యంత్రాంగం దగ్గర ఉందన్నారు. దానిని తెలుసుకొని పని చేస్తే మనందరం కలలుగనే కొత్త ఆంధ్రప్రదేశ్ కచ్చితంగా సాధ్యమన్నారు. మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తే దేనికి భయపడాల్సిన అవసరం లేదన్నారు.

గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా ఒత్తిళ్ళకు, భయాలకు అతీతంగా పనిచేయండన్నారు. మీకు కచ్చితంగా ప్రభుత్వ మద్దతు ఉంటుంది. మీరు చేసే పని ప్రజలకు మేలు చేసేది అయితే దానిని ప్రోత్సహించే బాధ్యత మేము తీసుకుంటామన్నారు. 1994 సమయంలో విజన్ 2020 అని ముఖ్యమంత్రి చెప్పినప్పుడు అపహాస్యం చేసిన వ్యక్తులే ఈరోజు సైబరాబాద్ లో స్థలాలు కొనుక్కుని ఆనందంగా ఉన్నారన్నారు. 2047 నాటికి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో తీసుకువచ్చిందే ఈ "స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్" అన్నారు.

### రూల్ ఆఫ్ లా బలంగా ఉండాలి

చాలా మంది పెట్టుబడుదారులు ఇతర దేశాలకు వెళ్ళడానికి ప్రధాన కారణం అక్కడ రూల్ ఆఫ్ లా చాలా బలంగా ఉండటం. రూల్ ఆఫ్ లా అనేది బలంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే ప్రతీ ఒక్కరికి కూడా రూల్ ఆఫ్ లా సమానంగా ఉండాలి. గోవా గొప్ప పర్యటక ప్రాంతం. ఆ రాష్ట్రానికి సగం ఆదాయం పర్యటకం మీదనే వస్తోంది. మన రాష్ట్రానికి కూడా విశాలమైన తీరప్రాంతం ఉంది. గోవా కంటే అద్భుతాలు చేయగలిగే వనరులు మన దగ్గర ఉన్నాయి. రాష్ట్రానికి వచ్చే విదేశీ పర్యటకులకు రక్షణ కల్పించడం మన ప్రధాన బాధ్యత.

### ముఖ్యమంత్రి, నేను పరస్పరం గౌరవించుకుంటాం

గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు ఎంతో గౌరవం ఇస్తారు. ఏ విషయంలో కూడా సంప్రదింపులు లేకుండా ముందుకు వెళ్లరు. నేను కూడా ఆయన నాయకత్వ తీరును, ఓపికను దగ్గర నుంచి గమనిస్తూ ప్రతి అంశాన్ని ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాలని భావిస్తాను. 21వ శతాబ్దంలో కూడా-నా కులం, నా వర్గం అంటే కష్టం. విభేదాలు, సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. సమస్యలు అందరికి ఉంటాయి. వాటిని శాంతియుత పంథాలో పరిష్కరించుకుందాం. ప్రతి సమస్యకు పరిష్కారం అనేది ఉంటుంది.

### చంద్రబాబు గొప్ప రాజనీతిజ్ఞుడు: పయ్యావుల కేశవ్

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ..స్వర్ణ ఆంధ్ర @ విజన్ 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ చేయడం చరిత్రను మలుపు తిప్పే రోజు అని అందులో మనందరం భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. స్వర్ణ ఆంధ్ర @ విజన్ 2047 డాక్యుమెంట్ రూపకల్పనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గంటలు, రోజులపాటు పని చేసిన అవిశ్రాంతమైన కృషి ఉందన్నారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో ముఖ్యమంత్రి మూలకారకుడు అని అన్నారు.

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంతో ఈ డాక్యుమెంట్ను రూపొందించినట్లు చెప్పారు. దేశంలో విజన్ డాక్యుమెంట్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. అప్పట్లో విజన్ 2020 తీసుకువచ్చినప్పుడు అందరూ ఏవేవో మాట్లాడారని, నేడు వాటి ఫలితాలు హైదరాబాద్ లో కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. పరిపాలన అంటే పారిశ్రామికవేత్తలను తరిమి, భవనాలు కూల్చటం కాదన్నారు.

విజన్ 2020 ఆలోచనల నుంచి పుట్టిందే నూతన హైదరాబాద్ అని నేడు అది విశ్వనగరంగా మారి లక్షల ఉద్యోగాలు ఐటీలో అందిస్తున్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే కాకుండా, దేశంలో ఏపీని మళ్లీ మొదటి స్థానంలో నిలబెట్టేందుకే ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఐటీ, డ్రిప్ ఇరిగేషన్ రంగాల్లో చేసిన ఆలోచనలు ఎంతోమంది జీవితాల్లో స్థిరపడేందుకు దోహదం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేపటి ఎన్నికల గురించి ఆలోచించరని కాని భవిష్యత్ తరాల గురించి ఆలోచించే రాజనీతిజ్ఞుడని తెలిపారు.

ఆదోని శాసనసభ్యులు పార్థసారథి మాట్లాడుతూ.. స్వర్ణ ఆంధ్ర ఏ విజన్ 2047 డాక్యుమెంట్ ద్వారా వచ్చే 100 ఏళ్లలో ప్రజలు మెరుగైన సౌకర్యాలు పొందుతారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో విజన్ డాక్యుమెంట్ లో పెట్టిన అంశాలన్నీ నెరవేరి కలల సాకారం జరుగుతుందని విశ్వసిస్తున్నానన్నారు. ప్రజలంతా ఈ విజన్ డాక్యుమెంట్ లో భాగస్వాములు కావాలన్నారు..

## చంద్రబాబు స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

అమరావతి, మహానాడు:

చంద్రబాబు అంటే అభివృద్ధికి అంబాసిడర్... ముఖ్యమంత్రి స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల వద్దకే పాలన అందించే దిశలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో బెస్తవారిపేట మండలం కొత్తపల్లి గ్రామం వద్ద శుక్రవారం కోనపల్లి రోడ్డు మరమ్మతు పనులను మంత్రి పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతికి ఇంకా నెల మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో మరమ్మతు పనులను మరింత ముమ్మరం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే స్థానిక ప్రజలను అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్న తీరుపై మంత్రి వివ రాలను అడిగి తెలుసుకున్నారు. నేడు ప్రకాశం జిల్లాలో దాదాపు రూ.21 కోట్లతో 1313 కి.మీ రహదారుల మర మ్మతు పనులు చేస్తున్నామన్నారు.

జనవరి 15 నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా పనిచేస్తున్నాం.. అయితే కొన్ని చోట్ల వర్షం వల్ల మరమ్మతు పనులు కొంతమేర ఆలస్యం అయినప్పటికీ జనవరి ఆఖరుకు గుంతల రహిత రహదారుల లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు.

గత పాలకులు నిర్లక్ష్యంతో నేడు అదనంగా రోడ్లపై రూ. 15 వేల కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం



సహకారంతో రూ. 75 వేల కోట్లు జాతీయ రహదారుల పనులు రాష్ట్రానికి తీసుకురావడంతో పాటు, ఆ పనులకు కూడా త్వరలో టెండర్లు పిలవనున్నమన్నారు. రాష్ట్రంలో పీపీపీ విధానంలో ద్వారా కొన్ని రహదారులను ఎంపిక చేసి, రూ.. 47 కోట్లతో ఏజెన్సీల ద్వారా సమగ్ర నివేదికలు రూపొందిస్తున్నామన్నారు. త్వరలో ఈ 1300 కి.మీ రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, మార్చి లోపు పనులు ప్రారంభించి.. గతంలో టీడీపీ హయాంలో మాదిరిగా సౌకర్యవంతమైన రోడ్లను ప్రజలకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు గిద్దలూరు ఎమ్మెల్యే ఎం.అశోక్ రెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

5

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, డిసెంబర్ 2024

# కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు ఉద్యోగ భరోసా

- ఈ నెల 29న యథావిధిగా రాత పరీక్ష
- అదనంగా మరో 323 పోస్టుల పెంపు
- వెయిటేజీ కింద 30 మార్కులు కొనసాగింపు
- హామీ ఇచ్చిన మంత్రి దామోదర



హైదరాబాద్,మహానాడు:

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ఉద్యోగాలకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ భరోసానిచ్చారు. రెగ్యులర్ ఎంప్లాయిస్ వచ్చినప్పటికీ, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఉద్యోగం నుంచి తీసేయబోమన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తనను కలిసిన ఏఎన్ఎంలతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. వారి సమస్యలు ఏంటో అడిగి తెలుసుకున్నారు.

తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు కోరగా, ఉద్యోగాల రెగ్యులరైజేషన్ అంశం కోర్టు పరిధిలో ఉందని మంత్రి వివరించారు. ఏఎన్ఎం రెగ్యులర్ పోస్టుల భర్తీకి ఈ నెల 29న జరుగుతున్న పరీక్ష యథావిధిగా నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు 30 మార్కులు వెయిటేజీ ఇస్తున్నామని, ఎగ్జామ్‌కు ప్రిపేర్ కావాలని సూచించారు.

పోస్టుల సంఖ్యను పెంచాలని ఏఎన్ఎంలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చిన 1931 పోస్టులకు అదనంగా మరో 323 పోస్టులను కూడా ఇదే నోటిఫికేషన్‌లో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

రెగ్యులర్ ఉద్యోగం రానివారిని, చివరివరకూ కాంట్రాక్ట్ ఉద్యోగంలో కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఏఎన్ఎంల కోరగా, సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు.

## అన్నం పెట్టే రైతుకు బేడీలు చరిత్ర

# గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వానిది

- రైతుకు బేడీలు వేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబి స్తుంది అనడానికి నేడు రైతుకు బేడీలు వేసి తీసుకపోవడమే నిద ర్శనం. రాష్ట్ర ప్రభుత్వ చర్యను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వివరిస్తున్న తీరు తెలంగాణ ప్రజలు ఇప్పటికే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆంక్షలు విధించే చర్యలు సరైనవి కాదు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల, పేదల పట్ల, విద్యార్థుల పట్ల, యువత పట్ల నిరంకుశంగా నియంత పోకడలతో వ్యవహరిస్తుంది అనడానికి అనేక సంఘటనలు జరిగినవి. పునరావృత్త మవుతున్నాయి .

ఈ సంఘటన తనకు సంబంధం లేదన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కానీ భూసేకరణ విషయంలో రైతులు నిరసన తెలియజేస్తే ముఖ్యమంత్రి మాట్లాడిన భాష వ్యవహరించిన తీరు అధికారులు ప్రేరణగా, భవిష్యత్తులో విధివిధానాలను రూపొందించుకునేలా పోలీస్ యంత్రాంగం భావించారు. పోలీస్ యంత్రాంగం కూడా కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్తున్నట్లు వ్యవహరించకుండా కొన్ని సందర్భాలలో రైతుల పట్ల, కార్మికుల పట్ల, విద్యార్థుల పట్ల, యువత పట్ల సానుభూతి మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. వారు అనేక బాధలలో ఉండి ప్రభుత్వ చర్యలను నిరసిస్తున్నారు తప్ప ఎవరిపైన ద్వేషం కాదు.

నేడు రాష్ట్రంలో గతంలో పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిరసన ప్రదర్శన పట్ల వ్యవహరించిన తీరు నేడు కాంగ్రెస్ పార్టీ కూడా, అదే విధంగా వ్యవహరిస్తూ తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. ఎవరు రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండ కట్టకూడదు అనే రీతిలో వ్యవహరిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తెలంగాణ ప్రజలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సభ్య సమాజం బాధపడేలా అన్నం పెట్టే రైతుకు బేడీలు చరిత్ర గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వానిది. నేడు కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ అడుగుజాడల్లో నడుస్తూ ముందు ముందు ఎవరు నిరసన ప్రదర్శన చేయకూడదనే నియంతృత్వ ధోరణి సరికాదు.నేడు రైతుకు బేడీలు వేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన నిరంతరం సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుంది.

## అర్జున్ అరెస్ట్‌పై బండి సంజయ్ అసహనం



హైదరాబాద్,మహానాడు:

జాతీయ అవార్డు గ్రహీత, నటుడు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసే విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ డ్రెస్ మార్చుకునేందుకు కూడా సమయం ఇవ్వకుండా నేరుగా తన బెడ్‌రూమ్ నుంచి తీసుకెళ్లడం అవమానకరమైన చర్య అని పేర్కొన్నారు. ప్రముఖ హీరో విషయంలో పోలీసులు ఇలా వ్యవహరించడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# జాతీయ అవార్డు విజేత అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

- సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్‌ని ఎందుకు అరెస్టులు చేయరు?
- మాజీ మంత్రి హరీష్ రావు
- అసలు బెన్ఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు..?
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు?



హైదరాబాద్,మహానాడు:

సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. దీనికి అసలు కారకులు, రాష్ట్ర పాలకులే. చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే.

రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సిఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్ ని ఎందుకు అరెస్టులు చేయరు?

రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరు? అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలి.

ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలి? ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి? ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి? చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలి. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదు.

# రైతన్నను రాజుగా మార్చడమే నా కల

- ఆగస్టు 15, 2025 కల్లా సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు
- ద్యాన పంటలు సాగుతో రైతాంగానికి మేలు
- ఎకరాకు నాలుగు ఏళ్లలో రూ.50 వేలు ప్రోత్సాహకం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం,మహానాడు:

ఆయిల్ పామ్ సాగుతో రైతన్నను రాజుగా మార్చడమే తన కలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు నష్టాల బారిన పడకుండా లాభాలు తెచ్చిపెట్టే పంట ఆయిల్ పామ్ అని తుమ్మల చెప్పారు.

తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయ్యే నాటికి పామాయిల్ గెల ధర భారీగా పెరిగిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం టన్ను పామాయిల్ గెలల ధర రూ.20,413 ఉన్నట్లు ఆయన వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు పొలం బాట పట్టేలా ఆయిల్ పామ్ సాగు ఉందని, తెలంగాణను ఆయిల్ పామ్ సాగుకు హబ్‌గా మార్చడమే తన జీవిత లక్ష్యమని చెప్పారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. "నా చిరకాల కోరిక సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం. ఆగస్టు 15, 2025 కల్లా సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తాం. రూ.66 కోట్లతో మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంక్రాంతి నాటికి శంకుస్థాపన చేస్తాం.

జాతీయ రహదారుల ఏర్పాటుతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతి బాట పడుతోంది. నా రాజకీయ జీవితంలో ఇరిగేషన్ నేషనల్ హైవేల కోసం క్యాబినెట్‌లో పనిచేసే అవకాశం లభించింది. రైతు బిడ్డనైన నాకు వ్యవసాయ శాఖ మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేసే అవకాశం కల్పించారు.

ఉద్యాన పంటలు సాగుతో రైతాంగానికి మేలు జరుగుతుంది. ఎకరాకు నాలుగు ఏళ్లలో రూ.50 వేలు ప్రోత్సాహకం అందిస్తాం. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణం చేయనున్నాం. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈనెల 7న దానికి శంకుస్థాపన చేయనున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో వసతులు కల్పించడం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీట్ల పెంపుపై ఆరోగ్య శాఖ మంత్రికి ప్రతిపాదనలు పంపా. విద్యా రంగంలో అంతర్జాతీయస్థాయి ప్రఖ్యాతి గాంచిన స్వామి నారాయణ ట్రస్ట్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తున్నాం ".

# హీరో అల్లు అర్జున్ తప్పేట్లయితది?

- చట్టం ఎటు పోయింది? ఎవరికి చుట్టమైంది?
- రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ & బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

జాతీయ అవార్డు విజేత సినీ సెలబ్రిటీ అల్లు అర్జున్ అరెస్టు అనేక అనుమానులకు తావిస్తున్నది. అభిమానంతో హీరోను, సినిమా యూనిట్ సభ్యులను చూడడానికి ప్రేక్షకులు ఎగబడతారు. దానికి సరైన ఏర్పాట్లు చేయాల్సింది సినిమా థియేటర్ యజమాన్యం, బందోబస్తు చేయాల్సింది పోలీసు వ్యవస్థ కదా? మరి హీరో అల్లు అర్జున్ తప్పేట్లయితది?

అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, ఇది ముమ్మాటికీ తెలంగాణ రాష్ట్రంలో మరొకసారి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్. రాష్ట్రంలో సొంత నియోజకవర్గ రైతు హీర్యానాయక్ గుండెపోటు వచ్చినా బేడీలు వేసి తీసుకెళ్లిన ఘటన చర్చకు రాకుండా చేయడానికేనా అనే అనుమానం వస్తుంది? తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇలా సెలబ్రిటీలను ఇబ్బంది పెట్టడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే చెల్లింది.

చట్టం ముందు అందరూ సమానమే అంటే రాష్ట్రంలో జరిగిన అనేక మంది తమ చావులకి కారణం సీఎం రేవంత్ రెడ్డే. రాష్ట్రంలో రైతులు.. ఆటో డ్రైవర్లు..గురుకుల విద్యార్థుల చావులకు.. చివరికి సొంత ఊరు కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కూడా చనిపోయారు మరి చట్టం ఎటు పోయింది? ఎవరికి చుట్టమైంది?

చట్టం ముందు అందరు సమానులే కదా.. మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయడం లేదు? చట్టం ఏమైంది ముఖ్యమంత్రికి చుట్టమైపోయిందా ? మరోవైపు తొక్కిసలాటలో మహిళ చనిపోవడం విషాదకరం. చనిపోయిన కుటుంబానికి చెందిన వారి భర్త స్వయంగా అల్లు అర్జున్ సంబంధం లేదు అవసరమనుకుంటే నేను కేసు వాపసు తీసుకుంటానని వారే స్టేట్మెంట్ ఇచ్చారు. మరి ఇందులో అల్లు అర్జున్ తప్పే కనబడతలేదు కదా? మరి ప్రభుత్వం అత్యుత్సాహం ప్రదర్శించి అల్లు అర్జున్ అరెస్టు చేయడం దేనికి సంకేతం?

# అత్యుత్తమ విధానాలను జూ పార్కుల్లో అమలుకు చర్యలు

- జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైన సౌకర్యాలతో తీర్చిదిద్ది సందర్శకులను ఆకట్టుకునేలా కార్యాచరణను అమలుచేయాలన్న మంత్రి సురేఖ
- అటవీ అధికారులతో కలిసి యానిమల్ అడాప్షన్ స్కీమ్ బ్రోచర్, డైరీ, కాఫీ టేబుల్ బుక్ ను ఆవిష్కరించిన మంత్రి
- జంతువుల భావోద్వేగాలను గమనిస్తూ, వాటిని సంరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని సూచన
- వరంగల్‌లోని కాకతీయ జూ పార్కుకు రెండు వైట్ టైగర్‌లు, సింహాన్ని తెప్పించే దిశగా సెంట్రల్ జూ అథారిటీని సంప్రదించాలని సూచన
- కోతుల బెడద నివారణకు కోఆర్డినేషన్ కమిటీల మీటింగ్ నిర్వహించాలని ఆదేశం
- జూస్ అండ్ పార్క్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ 13వ గవర్నింగ్ బాడీ సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్రంలోని అన్ని జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైర సౌకర్యాలతో తీర్చిదిద్ది, పర్యావరణహిత కార్యక్రమాలతో సందర్శకులను ఆకట్టుకునేలా కార్యాచరణను అమలుచేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అటవీశాఖను ఆదేశించారు.

ఈ రోజు డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో కొండా సురేఖ ఆధ్వర్యంలో జూస్ అండ్ పార్క్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ 13వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అటవీ అధికారులతో కలిసి యానిమల్ అడాప్షన్ స్కీమ్ బ్రోచర్, డైరీ, కాఫీ టేబుల్ బుక్ ను మంత్రి సురేఖ ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, సందర్శకుల అభిరుచుల మేరకు, పర్యావరణానికి ఏమాత్రం ఇబ్బంది కలగకుండా, అటవీశాఖకు ఆదాయం సమకూరే విధంగా పకడ్బందీ ప్రణాళికలతో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ పనిచేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రపంచవ్యాప్తంగా జూ పార్కుల్లో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేసి, ఉత్తమ విధానాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తొమ్మిది జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను అధికారులకు మంత్రి సురేఖకు వివరించారు.

రాష్ట్రంలోని నెహ్రూ జూ పార్క్, కాకతీయ జూ పార్క్, పిల్లల మర్రి మినీ జూపార్క్, లోయర్ మానేరు డీర్ పార్క్, కిన్నెరసాని డీర్ పార్క్ జంతు సంరక్షణ చర్యలు, కేబీఆర్, మృగవని, మహవీర్ హరిణ వనస్థలి, ఇతర అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో సందర్శకుల సంఖ్య పెరిగే విధంగా అమలు చేయాల్సిన అదనపు సౌకర్యాలపై మంత్రి సురేఖ అధికారులకు పలు సూచనలు చేశారు.

జంతువుల దత్తతపైఅనుసరిస్తున్న విధివిధానాలపై మంత్రి సురేఖ ఆరా తీశారు. సందర్శకులకు మెరుగైన సౌకర్యాల కల్పన నిమిత్తం ఆన్లైన్‌లో టికెట్ బుకింగ్, ఇంటిగ్రేటెడ్ ఫాస్ట్ ట్రాక్ పార్కింగ్ వంటి ఎన్నో సదుపాయాలను కల్పిస్తున్నట్లు జూ పార్క్స్ డైరెక్టర్ సునీల్ ఎస్. హేరామత్ మంత్రి సురేఖ గారికి వివరించారు. వృద్ధులు, చిన్నపిల్లల సౌకర్యాల నిమిత్తం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు.

### వరంగల్ కాకతీయ జూ పార్కుపై ప్రత్యేక దృష్టి

కాకతీయ జూ పార్కు మధ్య గుండా పోతున్న వరదనీటి డ్రైనేజీ కారణంగా దుర్వాసన వస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, డ్రైనేజీని జూ పార్కు బయటకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కాకతీయ జూ పార్కుకు రెండు వైట్ టైగర్ లు, సింహాన్ని తెప్పించే దిశగా సెంట్రల్ జూ అథారిటీని సంప్రదించాలని మంత్రి చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలుసింగ్‌ను ఆదేశించారు. ఈ మధ్యే వరంగల్ జూ పార్కుకు పులిని తరలించిన తర్వాత సందర్శకుల సంఖ్య పెరుగుతున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. వరంగల్ జూ పార్కుతో పాటు ఇతర జూ పార్కుల్లో ఎన్విరాన్ మెంట్ ఎడ్యుకేషన్ సెంటర్ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు.

### కోతుల సమస్య నివారణకు...

కోతుల బెడద నివారణకు సంబంధిత అన్ని శాఖలతో కోఆర్డినేషన్ కమిటి మీటింగ్ నిర్వహించి, కోతుల సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం కనుగొనేలా చర్యలు చేపట్టాలన్నారు. కోతులను వన్యప్రాణి జాబితా నుండి తొలగించినందు వల్ల ఈ దిశగా కచ్చితమైన విధివిధానాలను రూపొందించి కోతుల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని మంత్రి సురేఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్ ను ఆదేశించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 14, డిసెంబర్ 2024

# రేషన్ కార్డుల పరిశీలన మొదలు

**విజయవాడ,మహానాడు:**

రేషన్ కార్డుల పరిశీలన మొదలయింది. ఈ పరిశీలనలో మొత్తం పదమూడు ప్రశ్నలున్నాయి. వీటిలో ఏ ఒక్క ప్రశ్నకు అవునని లబ్దిదారుడు సమాధానమిచ్చినా రేషన్ కార్డు రద్దవు తుంది. సామాజిక పింఛన్ల తనిఖీల్లో భాగంగా సచివాలయ సిబ్బంది పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామంలో నలభై ఇళ్లలో పరిశీలన చేస్తున్నారు.

ఇక నుంచి నిజమైన అర్హుడే ఫించన్ పొందెందుకే ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది. ప్రతి జిల్లాకు ఒక సచివా లయం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక పింఛన్లు తీసుకునే లబ్ధిదారుల సంఖ్యను కుదించ డానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాకు ఒక సచివాలయాన్ని ఎంపిక చేశారు.

పైలెట్ ప్రాజెక్టులో వచ్చే సమాచారాన్ని అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో త్వరలో ఇదే విధమైన తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తుంది. భోగస్, అనర్హుల పింఛన్ల విషయంపై వికలాంగులు, ఇతర కేటగిరీల్లో అనర్హులు పింఛన్ పొందుతున్నట్లు ప్రభుత్వానికి కొన్ని ఫిర్యాదులు అందాయి. దాదాపు యాభై ఆరు లక్షల మంది అనర్హులుగా ఉన్నారని ఫిర్యాదులందడంతో ఈ తనిఖీలను చేపట్టింది. తనిఖీల్లో సచివాలయ సిబ్బందిని కాకుండా పక్క మండలానికి చెందిన సిబ్బందిని నియమించింది. ఒక్కో సర్వే బృందం 40 మంది పింఛనుదారులను ప్రత్యక్షంగా కలిసి యాప్‌లో వివరాలు సేకరించనుంది.

**ప్రశ్నలివే...**

- పింఛనుదారుని స్టేటస్‌ను యాప్‌లో నివాసం ఉంటున్నారా? మరణించారా? అందుబాటులో లేరు అనే కాలమ్ పూర్తిచేయాల్సి ఉంటుంది.
- కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లోనైతే రూ.10 వేలు, పట్టణ ప్రాంతాల్లోనైతే రూ.12 వేలు ఆపైన ఉందా?
- కుటుంబానికి మూడెకరాలు కంటే ఎక్కువ మాగాణి,




పదెకరాల కంటే ఎక్కువ మెట్ట లేదా రెండూ కలిపి పదెకరాల కంటే ఎక్కువ భూమి ఉందా?
- కుటుంబంలో ఎవరైనా నాలుగు చక్రాల వాహనం కలిగి ఉన్నారా? (ట్యాక్సీ, ట్రాక్టర్లు, ఆటో మినహాయింపు
- అవును, లేదు అనే కాలమ్ పూర్తి చేయాల్సి ఉంటుంది.
- అదే విధంగా కుటుంబంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి లేదా ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగి లేదా పెన్షనర్ ఎవరైనా ఉన్నారా?
- కుటుంబ సరాసరి విద్యుత్ వినియోగం 300 యూనిట్ల కంటే ఎక్కువ ఉందా?
- మున్సిపల్ ప్రాంతాల్లో కుటుంబానికి 1000 చదరపు అడుగులు కంటే ఎక్కువ నిర్మాణ ప్రాంతం ఉందా?
- కుటుంబంలో ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారా?
- కుటుంబంలో ఎవరైనా ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్నారా?
- పింఛన్‌దారు వికలాంగత్వం కలిగి ఉన్నారా?
- పింఛన్‌దారుని రీ అసెస్‌మెంట్‌కు (వైద్య పరీక్షలకు) సిఫార్సు చేస్తున్నారా?

పై ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసిన అనంతరం పింఛను కొనసాగించడానికి సిఫార్సు చేస్తున్నారా లేదా అనే వివరాలు తనిఖీ చేసే ఉద్యోగి యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అనంతరం పింఛన్‌దారుని ఫొటో క్యాప్చర్ చేయాల్సి ఉంటుందని ఉద్యోగులకు ప్రభుత్వం సూచించింది

# అర్జున్‌పై.. రేవతి భర్త ఏమని ఫిర్యాదు చేశారంటే..


- **ఇప్పుడు మళ్లీ తాను కేసు ఉపసంహరించుకుంటానని రేవతి భర్త**

**(రమణ)**

సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే 39 ఏళ్ల మహిళ మరణించడం, ఆమె కుమారుడు శ్రీతేజకు తీవ్ర గాయాలు అవ్వడంతో.. ఆమె భర్త థియేటర్ యాజమాన్యం, హీరో అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 105, 118 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు

పుష్ప -2 ప్రీమియర్ షో కారణంగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్ సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే 39 ఏళ్ల మహిళ మరణించడం, ఆమె కుమారుడు శ్రీతేజకు తీవ్ర గాయాలు అవ్వడంతో ఆమె భర్త థియేటర్ యాజమాన్యం, హీరో అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 105, 118 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.





అల్లు అర్జున్ థియేటర్‌కు వచ్చిన సమయంలో , భద్రతాపరంగా జాగ్రత్తలు తీసుకోనందుకు థియేటర్ యాజ మాన్యంపై కూడా వివిధ సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ కేసు విషయంలో శు క్రవారం అల్లు అర్జున్ ఇంటికి వెళ్లిన పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ నుంచి వైద్య పరీక్షల నిమిత్తతం బన్నీని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లుగా తెలుస్తోంది.

ఇదిలా ఉండగా బాధిత కుటుంబం పెట్టిన కేసు కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. రేవతి భర్త భాస్కర్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కేస్ పెట్టారు. అందులో ఏముందంటే.. "పుష్ప -2 ప్రీమియర్ చూడటానికి భార్య బిడ్డలతో సంధ్య థియేటర్‌కు వెళ్లగా అదే సమయంలో హీరో అల్లు అర్జున్ థియేటర్ విజిట్‌కు వచ్చారు. అప్పటికే క్రౌడ్‌తో థియేటర్ అంతా నిండిపోయింది. ఎటువంటి ముందస్తు ప్రణాళిక లేకుండా సరైన వసతులు ఏర్పాటు చేయకుండా ఎక్కువమందితో ప్రేక్షకులను థియేటర్ లోపలికి అనుమతించి మాకు సీట్లు లేకుండా చేశారు. మమ్మల్ని కిందకు నెట్టివేసి నా భార్య మరణానికి, నా బిడ్డ శ్రీతేజ ఆస్పత్రిపాలు కావడానికి కారకులైన సంధ్య థియేటర్ యాజమాన్యం, సిబ్బంది, తోపులాటకు కారణమైన అల్లు అర్జున్, ఆయన వ్యక్తిగత సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని" భాస్కర్ కోరారు. అయితే బాధిత కుటుంబానికి అల్లు అర్జున్ రూ. 25 లక్షలు సాయం ప్రకటించారు.

విచిత్రంగా ఇప్పుడు అదే మృతురాలు రేవతి భర్త భాస్కర్.. తాను కేసు ఉప సంహరించుకుంటానని చెప్పడం విచిత్రం. అర్జున్‌ను అరెస్టు చేశారన్న వార్త చూశానని, ఆయనపై తాను పెట్టిన కేసు ఉపసంహరించుకుంటానని చెప్పారు.

# 2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

- **గ్రీన్ పవర్ ఉత్పత్తికి దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం:**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్,మహానాడు:**

2030 నాటికి 20 గిగా వాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుంది, పునరుత్పత్తి(గ్రీన్ పవర్) విద్యుత్ రంగం దిశగా రాష్ట్రం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిసెంబర్ 14 నుండి 20, 2024 వరకు నిర్వహించనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా , తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ పొదుపు వేడుకలు ఘనంగా జరుగనున్నాయి.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలంగాణ రాష్ట్ర పునరుత్పత్తి విద్యుత్ అభివృద్ధి సంస్థ అధి కారులు రూపొందించిన 2025 సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ పొదుపు క్యాలెండర్ను శుక్రవారం ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2030 నాటికి 20GW పునరుత్పత్తి విద్యుత్ మరియు 2035 నాటికి 40GW స్థాపన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొం



దిస్తుందని వెల్లడించారు. విద్యుత్ పొదుపు, విద్యుత్ సమర్థత సాధనకు అన్ని రంగాల్లో టెక్నాలజీ ఆధారిత చర్యలు తీసు కుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

విద్యుత్ పొదుపు వారోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మీడియా ద్వారా విస్తృత ప్రచారం, విద్యుత్ ర్యాలీలు, డిబేట్లు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎంకు వివరించారు. కార్యక్ర మంలో టీజీ రెడ్కో జిఎం gsv ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటరమణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రైతన్నల దయనీయ స్థితి

- **ధాన్యం రైతుకు కనీసం మద్దతు ధర కల్పించలేని దుస్థితి**
- **తొక్కిసలాటలో ఒక మరణానికి కారణమంటూ అల్లు అర్జున్ అరెస్ట్**
- **గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాటకు 29 మంది ప్రాణం బలి**
- **అందుకు పూర్తిగా అప్పటి సీఎం చంద్రబాబే కారణం**
- **మరి అందుకు ఆయన్ను ఎన్నిసార్లు అరెస్ట్ చేయాలి?**
- **ఇంకా ఇరుకు సందులో మీటింగ్‌కు ఏడుగురు బలి**
- **చీరల పంపిణీలో మరో ముగ్గురి ప్రాణాలు పోయాయి**
- **వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఏపీ తెలుగు అకాడమీ మాజీ ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి**

**తాడేపల్లి,మహానాడు:**

మోసం చేయడమే చంద్రబాబు నైజం అని, ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రచారం చేసిన హామీలేవీ కూటమి ప్రభుత్వం అమలు చేయలేదన్న విషయం ఆరు నెలల్లోనే తేలిపోయిందని ఏపీ తెలుగు అకాడమీ మాజీ ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీలు రాష్ట్ర ప్రజలను, అన్ని వర్గాలను వంచించాయని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె ఆక్షేపించారు.

అంతకు ముందు 2014-19 మధ్య చంద్రబాబు పాలనలో నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోయారు. రైతులకు ప్రకటించిన రూ.20 వేల పెట్టుబడి సాయం లేదు. వారికి తగిన విత్తనాలు, ఎరువులు అందడం లేదు. ఎలాగోలా కష్టపడి పంట పండించినా ఇప్పుడు ధాన్యం సేకరణ సక్రమంగా లేదు. కనీస మద్దతు ధర అంతకన్నా లేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో తేమ శాతం పేరుతో రైతును దోచుకుంటున్నారు.



పంటలకు కనీస మద్దతు ధర చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దళారులు, మిల్లర్లు కలిసి రైతు కష్టాన్ని దోచుకు తింటున్నారు. కర్నూలులో టమోట రైతు 50 పైసలకు తెగనమ్ముతుంటే, హెరిటేజ్‌తోపాటు బయట మార్కెట్‌లో కేజీ రూ.50 పెట్టి కొనాల్సి వస్తోంది. బాబు పాలనలో ఇంత దారుణంగా ఉంది రైతుల పరిస్థితి. 75 కేజీల ధాన్యానికి కనీస మద్దతు ధర రూ.1725 ఎక్కడా లభించడం లేదు. ప్రతి బస్తాపై రైతులు రూ.300 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారు.

హైదరాబాద్‌లో థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఒకరు మరణిస్తే, హీరో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మరి గోదావరి పుష్కరాల సందర్భంగా రాజమహేంద్ర వరంలో తొక్కిసలాటకు 29 మంది బలయ్యారు. ఆ ఘటనకు పూర్తి బాధ్యుడు అప్పటి సీఎం చంద్రబాబు. మరి ఆ లెక్కన చంద్రబాబును ఎన్నిసార్లు అరెస్ట్ చేయాలి?.

కందుకూరులో ఇరుకు సందులో మీటింగ్ పెట్టి ఏడుగురిని, మరో చోట చీరల పంపిణీ పేరుతో చేసిన ప్రహస నానికి ముగ్గురు బలయ్యారు. ఇంత మందిని బలిగొన్న చంద్ర బాబు సంతోషంగా బయట తిరగడం అత్యంత దారుణం. ఇంత మందిని దగా చేసిన చంద్రబాబు ఎప్పటికైనా మూల్యం చెల్లించుకోక తప్పదని నందమూరి లక్ష్మీపార్వతి చెప్పారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

- **ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**గుడ్లవల్లేరు, మహానాడు:** గుడివాడ నియోజకవర్గ పరిధిలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యతాక్రమంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ఒక్కరోజులో ఏళ్ల తరబడి తిష్ఠ వేసిన సమస్యల పరిష్కరించడం సాధ్యం కాదని... ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. గుడ్లవల్లేరు మండలం చంద్రన్న కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. తొలి విడతగా కాలనీలోని ప్రధాన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల నిమిత్తం సీఎం చంద్రబాబును 13 సార్లు కలిసినట్టు తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద సీఎం చంద్రబాబును ఇన్ని సార్లు కలిసిన ప్రజా ప్రతినిధిని తానే కావచ్చని ఆయన పేర్కొన్నారు.

దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన గుడివాడ అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రతి చోటికి వెళ్లి నిధులు సాధించుకు వస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్రం దారుణ స్థితిలో ఉందని.. పరిస్థితులన్నీ



చక్కదిద్ది అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని తీసుకెళ్ళేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చంద్రన్న కాలనీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జనవరి నెలలో ప్రధాన రహదారి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే రాము ప్రకటించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బీజేపీ కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆహుతులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

- **రాష్ట్రంలోని విభిన్న సంస్కృతులను ప్రతిబింబించేలా ప్రదర్శనలు**
- **కళాకారుల ప్రదర్శనలతో పులకించిన విజయవాడ**
- **చిన్నారుల నృత్యాలతో తన్మయం చెందిన వీక్షకులు**
- **ఆకట్టుకున్న ప్రదర్శనలు**
- **కడుపుబ్బ నవ్వించిన స్కిట్స్, మిమిక్రీ ప్రదర్శనలు**

**విజయవాడ,మహానాడు:**

స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడ నడిబొడ్డున ఉన్న ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 విజన్ శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి వేల సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భాంగా సభా కార్యక్రమానికి ముందుగా వీక్షకులను ఉత్సాహపరచడానికి రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశే షంగా ఆకట్టుకున్నాయి. కళకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకుల మనస్సులను దోచాయి.

గణేష్ వందనం కూచిపూడి నృత్యంతో ప్రారంభమైన సాంస్కృతిక ప్రదర్శనలు దాదాపు 2గంటలకు పైగా సాగాయి. రమణ, రాజేష్ ల బృందం రూపొందించి ఆలపించన విజన్ 2047పై పాటలు ఆకట్టుకున్నాయి. అలాగే వ్యవసాయం థీమ్ తో పది మంది కూచిపూడి నృత్య కళాకారులు చేసిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను అలరించింది. ఇక పేదరికంపై 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను అలరించింది.

ఇక మిమిక్రీ బాబూరావు చేసిన మిమిక్రీకి ఆహుతుల చప్పట్లతో ప్రాంగణం మార్మోగిపోయింది. ఏసు ప్రసాద్



బృందం చేసిన గరగలు జానపద కళా రూపం ఆకట్టుకుంది. రాజీవ్ బృందం డప్పులతో చేసిన కళా ప్రదర్శన విశేష మన్ననలు పొందింది. అటుపై స్వచ్ఛాంధ్ర థీమ్ తో 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అలరించింది. హరిబాబు బృందం ప్రదర్శించిన హాస్యవల్లరి కార్యక్రమం నవ్వులు పూయించింది. శ్రీదేవీ బృందం ప్రదర్శించిన బుర్రకథ ఆకట్టుకుంది. అలాగే సత్యరాజు బృందం ప్రదర్శించిన తప్పుటగుళ్లు కళారూపం మన ప్రాచీన సాంప్రదాయాన్ని గుర్తు చేసింది.

హంసధ్వని కూచిపూడి నృత్యాలయ, ఎనికేపాడుకు చెందిన విజ్ఞాన విహార హై స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక నృత్యాలు వీక్షకులను తన్మయత్వానికి గురిచేశాయి. దాదాపు రెండు గంటలు సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఆకట్టుకున్నాయి. కళాకారులు, చిన్నారులు ప్రదర్శనలు కార్యక్రమానికి హైలెట్‌గా నిలిచాయి.

# రైతులకు బేడీలు వేసి తీసుకువెళ్ళడానికి వాళ్లేమైనా ఉగ్రవాదులా?

- **నాటకాలు కట్టిపెట్టి.. ప్రజాపాలన సాగించాలి**
- **రేవంత్‌పై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆగ్రహం**

**హైదరాబాద్,మహానాడు:**



లగచర్ల రైతులను జైల్లో పెట్టడమే కాకుండా గిరిజన రైతు గుండెనొప్పితో ఆసుపత్రి తీసుకెళ్లమంటే బేడీలు వెళ్లి తీసుకెళ్లిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. ఇది చాలా దుర్మార్గమైన చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. రైతు రాజ్యం తెస్తామన్న రేవంత్ రెడ్డి.. ఇవాల్టి ఘటనతో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు.

యావత్ తెలంగాణ సమాజం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది.

సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించి నట్లు రేవంత్ రెడ్డి నాటకం ఆడుతున్నారు. నాటకాలు కట్టిపెట్టి.. ప్రజాపాలన సాగించాలి. రైతులకు బేడీలు వేసి తీసుకువెళ్ళడానికి వాళ్లేమైన ఉగ్రవాదులా? ఉగ్రవాదులను, సంఘవిద్రోహ శక్తులను జైలుకు తీసుకుపోయినట్టు మరీ అంత దారుణంగా అన్నదాతలను బేడీలు వేసి తీసుకుపోవడం దుర్మార్గం, ఇది నిరంకుశత్వానికి నిదర్శనం.

ఆ రైతుకు గుండెపోటు వచ్చిందని తెలిసి కూడా బేడీలు వేసి తీసుకుపోవడం ఏంటి కనీసం ఆసుపత్రి కి కూడా బేడీలు వేసి తీసుకువెళ్ళడం ఏంది? దీన్ని చూసి తెలంగాణ సమాజం ఆగ్రహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తుంది. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం కుడా ఖమ్మం జిల్లా రైతులకు బేడీలు వేసి జైల్లో పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, బీ ఆర్ ఎస్ ప్రభుత్వానికి తేడా లేదు. దీనిపై మానవ హక్కుల సంఘాలు స్పందించాలి.

7
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, డిసెంబర్ 2024

## దర్శిలో పార్కులను సుందరీకరిస్తాం : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మహానాడు: ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ అందించే విధంగా పట్టణంలో పార్కులను అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. పట్టణంలోని కురిచేడు రోడ్డులో గల ఎన్.టి.ఆర్ పల్లెవనం పార్కును శుక్రవారం సాయంత్రం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ దర్శి పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ముందుకి వెళుతున్నామని అన్నారు. ఈ ఎన్. టి. ఆర్. పల్లెవనం పార్కు అటవీ శాఖ పరిధిలో ఉందని, నిర్వహణ బాధ్యతలు నగరపాలక సంస్థ కు అప్పచెప్పాలని అటవీ శాఖ అధికారులను ఆమె కోరారు.

పార్కు కేవలం ఇప్పుడు పగటి పూట మాత్రమే తెరుస్తున్నారని ప్రజలందరికీ ఆహ్లాదకరంగా ఉండే విధంగా తీర్చేదిద్ది మరికొన్ని వసతులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇకపై సాయంత్రం కూడా పార్కు తెరిచి మహిళలు, పెద్దలు వాకింగ్ ట్రాక్ వినియోగించుకునేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, రేంజ్ ఆఫీసర్ అమర, మున్సిపల్ కమిషనర్ మహేష్, తదితరులు ఉన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసు విచారణ వాయిదా



న్యూఢిల్లీ: ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల బదిలీ, బెయిల్ రద్దు పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. సీబీఐ, ఈడీ కేసుల స్టేటస్ వివరాలు గురువారం సాయంత్రం ఫైల్ చేసినట్టు సీబీఐ తరఫు న్యాయవాది కోర్టుకు చెప్పారు. సీబీఐ దాఖలు చేసిన స్టేటస్ రిపోర్ట్ కాపీ తాం పరిశీలిస్తామని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం పేర్కొంది. తాం కూడా చూడటానికి కొంత సమయం కావాలని జగన్ తరఫు న్యాయవాది కోరారు. జనవరి 10న తదుపరి విచారణ చేపడతామని ధర్మాసనం తెలిపింది.

## దివ్యాంగునికి సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సాయం

ప్రకాశం, మహానాడు: ఒంగోలుకు చెందిన లక్కవరపు భాస్కర్ అనే 14 ఏళ్ల బాలుడు కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు.



పుట్టకతోనే మానసిక వికాలంగుడైన భాస్కర్‌కు మెడికల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సాయాన్ని ఇవ్వాలని ఆదేశించారు. శుక్రవారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సీఎంఆర్ఎఫ్ నుంచి వచ్చిన రూ.5 వేల చెక్కును భాస్కర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. భాస్కర్ కుటుంబానికి అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుదని రామయ్య భరోసా ఇచ్చారు.

## మినీ బస్సులు నడపండి

- ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, మహానాడు: నగరంలో ఆర్టీసీ మినీ బస్సులను నడపాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి రీజనల్ మేనేజర్ రవికాంత్ ను కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు.



ఈ సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కొన్నేళ్లుగా గుంటూరులో పట్టణ జనాభా పెరుగుతోందని, ప్రత్యేకించి సంపత్ నగర్, శ్రీనివాసరావు పేట, మిర్చి యార్డు ప్రాంతాలు, గుంటూరు నగర పాలక సంస్థలో విలీనమై వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని తెలిపారు.

పలకలూరు రోడ్డు, ఎస్‌వీఎన్ కాలనీ అనేది విద్యా సంస్థల కేంద్రంగా, విద్యార్థుల కోసం పెరుగుతున్న కేంద్రంగా ఉందన్నారు. స్వర్ణభారతి నగర్ ప్రాంతంలోని నివాసితులలో ఎక్కువ మంది రోజువారీ వేతనాలు పొందేవారు ఉన్నారన్నారు. వీరి సౌకర్యార్థం ఆర్టీసీ బస్టాండ్ నుండి మిర్చి యార్డ్, పలకలూరు రోడ్డు వరకు మినీ బస్సులను నడపాలని ఎమ్మెల్యే రీజనల్ మేనేజర్‌ని కోరారు.

## వైసీపీ ఆందోళనలపై రైతుల ఆత్మలు ఘోషిస్తున్నాయి

- కొమ్మాలపాటి శ్రీధర్



పల్నాడు, మహానాడు: రాష్ట్రంలో వైసీపీ తీరు, వ్యవసాయ సమస్యలంటూ చేస్తున్న ఆందోళనలపై రైతుల ఆత్మలు ఘోషిస్తుంటాయని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఎద్దేవా చేశారు. అయిదేళ్ల పాటు వ్యవసాయాన్ని సంక్షోభంలోకి, రైతుల్ని బలిపీటంపైకి నెట్టి, అప్పుల్లో, రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీని నెంబర్-1 గా నిలిపిన వారికి అసలు అన్నదాతల ఊసెత్తే నైతిక అర్హత ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. అన్నదాతకు అండగా వైసీపీ అంటూ ఆ పార్టీ పిలుపునిచ్చిన ఆందోళనలను పల్నాడు సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పట్టించుకోలేదని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో నడుస్తున్నది రైతు సంక్షేమ ప్రభుత్వం అని, జూన్-4 తర్వాతి నుంచి అన్నదాతలు ఆ మార్పును కళ్లారా చూస్తున్నా రని అన్నారు. వైకాపా అయిదేళ్ల పాలనలో సాగుభారమై, అప్పుల ఊబిలో చిక్కుకు పోయిన వారందర్నీ గట్టెక్కించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులపై రుణభారం తప్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి కావాల్సిన అన్ని చర్యలను ఈ అయిదేళ్లలో ప్రజా ప్రభుత్వం తీసుకోనుందని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారం పట్ల ఉన్న శ్రద్ధ ఏమిటో రెండు రోజుల పాటు ఐఏఎస్‌లతో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యల బట్టే అర్థం చేసుకోవచ్చని అన్నారు.

## అల్లు అరవింద్‌కు బాబు ఫోన్

విజయవాడ: సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్ అరెస్టయి, జైలుకు వెళ్లిన నేపథ్యంలో ఆయన అరెస్టును ఖండిస్తూ సినీ, రాజకీయ ప్రముఖులు ప్రకటనలిస్తున్నారు. ఈ నేపథ్యంలో అర్జున్ తండ్రి, నిర్మాత అల్లు అరవింద్‌కు సీఎం చంద్రబాబునాయుడు ఫోన్ చేసి మాట్లాడారు. అరెస్టు ఘటనపై ఆందోళన చెందవద్దని, మనోధైర్యంతో ఉండాలని సూచించారు. అరెస్టు పరిణామాలు అడిగి తెలుసుకున్నారు.



## భోలే బాబాను ఎందుకు అరెస్ట్ చేయలేదు?: బన్నీ ఫ్యాన్స్

విజయవాడ:సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. అయితే బన్నీ ప్రమేయం లేకుండా జరిగిన ప్రమాదంలో ఆయనను అరెస్ట్ చేయడం ఏమిటని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూపీలోని హాథ్రస్ సత్సంగ్‌లో జరిగిన తొక్కిసలాటలో 121 మంది చనిపోయినా 'భోలే బాబా'ను అరెస్ట్ చేయలేదని, అల్లు అర్జున్‌ని మాత్రం అరెస్ట్ చేస్తారా?' అని ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు.

## అర్జున్ అరెస్టు సమ్మతం కాదు

- ఎక్స్ వేదికగా వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఖండన

హైదరాబాద్: సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేనిది. అదే సమయంలో దీనిపై అల్లు అర్జున్ తన విచారాన్ని వ్యక్తంచేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించారు. అయితే ఈ ఘటనకు నేరుగా అతడ్ని బాధ్యుడ్ని చేయడం ఎంతవరకు సమంజసం? తొక్కిసలాట ఘటనలో తన ప్రమేయం లేకపోయినా అర్జున్‌పై క్రిమినల్ కేసులు బనాయించి, అరెస్టు చేయడం సమ్మతంకాదు. అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను.

## ఏపీలో 4 పంచాయతీలకు జాతీయ అవార్డులు

- రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నాలుగు గ్రామ పంచాయతీలకు జాతీయ అవార్డులు వరించాయి. వివిధ కేటగిరీల్లో భాగంగా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అవార్డులు ప్రదానం చేశారు. ఆరోగ్యకర కేటగిరీలో చిత్తూరు జిల్లాలో బొమ్మ




సముద్రం, పచ్చదనం-పరిశుభ్రత కేటగిరీలో అనకాపల్లి జిల్లాలో తగరంపూడికి, సంతృప్తికర మంచినీరు కేటగిరీలో అనకాపల్లి జిల్లాలో న్యాయం పూడికి, సామాజిక భద్రతలో ఎన్టీఆర్ జిల్లాలో ముప్పాళ్ల పంచాయతీలకు అవార్డులు వచ్చాయి.

## కూటమి సర్కారుతోనే ప్రగతి

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మహానాడు:

కూటమి సర్కారు పాలనతోనే రాష్ట్రం ప్రగతి పథాన ఉంటుందని, రాష్ట్రం ఎంచుకున్న లక్ష్యాలకు కేంద్ర సహకారం కూడా తోడై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి



బాటలో పయనిస్తోందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ముప్పాళ్ల మండలం ముప్పాళ్ల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే హాజరై, మాట్లాడారు. గ్రామ సభల ద్వారా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

మన భూములు మీద అతని ఫోటో వేసుకుని మరీ కబ్జాలు చేశారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక, ఆ బొమ్మ పీకి పడేసి, రాజముద్ర వేశారన్నారు. రెవెన్యూ సదస్సులతో కూటమి భూబాధితులకు అండగా నిలుస్తోందన్నారు.

2019లో జగన్ సైకో ముఠా గద్దెనెక్కగానే భూ బకాసురుల్లా ప్రజల భూముల పైన పడ్డారు. సైకో జగన్ ముఠా బారిన పడి భూములు కోల్పోయిన వారికి అండగా ఈ రెవెన్యూ సదస్సులు నిలుస్తున్నాయన్నారు. గ్రామస్థాయిలో భూముల సమస్యల పరిష్కారానికి అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శిస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఆ తొక్కిసలాట పోలీసు వైఫల్యమే

- దానికి అల్లు అర్జున్ కారణం కాదు
- అల్లు అర్జున్ అరెస్ట్‌పై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్



హైదరాబాద్,మహానాడు:

పుష్ప 2 ప్రిమియర్ షో విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద విషాదకరమైన తొక్కిసలాట ఘటన పోలీసు శాఖ వైఫల్యమే తప్పు.. తన ప్రశంసలు, విజయాలతో తెలుగు రాష్ట్రాలకు ఎనలేని గర్వాన్ని తెచ్చిపెట్టిన జాతీయ అవార్డు గ్రహీత స్టార్ అల్లు అర్జున్ తప్పు కాదని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. అర్జున్ నేరుగా బాధ్యత వహించని దానికి అతనిని జవాబుదారీగా ఉంచడం అన్యాయం, అసమంజసమైనదనినారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లోని దైహిక సమస్యలు, లోపాలను పరిష్కరించడానికి బదులుగా, ప్రముఖ చిహ్నాన్ని లక్ష్యంగా చేసుకోవడం పరిపాలనపై చెడుగా ప్రతిబింబిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.

## చట్టం ముందు అందరూ సమానులే

- ఇందులో నా జోక్యం ఏమీ ఉండదు
- మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులు
- అల్లు అర్జున్ అరెస్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఢిల్లీ,మహానాడు:

అల్లు అర్జున్ అరెస్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. "ఇందులో నా జోక్యం ఏమీ ఉండదు. చట్టం ముందు అందరూ సమానులే. చట్టపరమైన ప్రక్రియ జరుగుతుంద"ని స్పష్టం చేశారు. తొక్కిసలాటలో ఒకరు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నటుడు మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులున్నాయని పేర్కొన్నారు.

## ప్రజల బాగోగులు చూడడమే చంద్రబాబు లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ,మహానాడు:

స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరితో పాటు పలువురు మంత్రులు, కలెక్టర్లు, అధికారులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ అద్భుతమని,



ఈరోజు ఏపీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన రోజు అని కొనియాడారు. స్వర్ణాంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్ కోసం చంద్రబాబు అహర్నిశలు శ్రమించారన్నారు. నాడు చంద్రబాబు ఇంటర్నెట్ అంటే నవ్వారని, ఇవాళ పంప్‌సెట్‌ను కూడా ఇంటర్నెట్ ద్వారా నడిపిస్తున్నారన్నారు. ప్రపంచ దేశాల్లో అత్యధికంగా సంపాదించే జాబితాలో తెలుగువాళ్లు ఉన్నారంటే దానికి కారణం చంద్రబాబు అన్నారు.



సినీనటుడు మోహన్ బాబు దాడిలో గాయపడి సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న టి.వి 9 రిపోర్టర్ రంజిత్‌ను పరామర్శించిన టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, టియుడబ్ల్యూజే కోశాధికారి పి.యోగనంద్, హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి యార నవీన్ కుమార్‌లు.


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, డిసెంబర్ 2024








విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో స్వర్ణ ఆంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు..






























09
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 14, డిసెంబర్ 2024

# కేటీఆర్ అరెస్టుకు రైట్ రైట్

- అనుమతి ఇచ్చిన తెలంగాణ గవర్నర్
- ప్రభుత్వానికి చేరిన ఫైలు
- ముందు ఏసీబీ విచారణకు నోటీసు
- తర్వాత విచారణలోనే అరెస్ట్ ?
- ఫార్ములా ఈ రేస్ కుంభకోణంలో పట్టుబిగిస్తున్న కాంగ్రెస్ సర్కార్
- ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే అడ్డగోలుగా 50 కోట్ల చెల్లింపులు
- నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థలకు నిధుల చెల్లింపు



(మహానాడు ప్రధాన ప్రతినిధి)

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రేవంత్ సర్కారు ఉచ్చు బిగిస్తోంది. ఫార్ములా ఈ- రేస్ కుంభకోణంలో జరిగిన ఆర్థిక అవకతవకలు, నిబంధనలకు విరుద్ధంగా నిధుల మంజూరు అంశాలపై కేటీఆర్ పాత్రను నిర్ధారించిన ఏసీబీ, ఆయన విచారణకు ప్రభుత్వ అనుమతి కోరింది. ఇదే కేసులో కీలకపాత్ర పోషించిన ఇద్దరు ఐఏఎస్‌ల విచారణకు ప్రభుత్వం అనుమతించింది.

అయితే కేటీఆర్ ఎమ్మెల్యే అయినందున, ఆయన విచారణకు అనుమతి కోరుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరింది. సుదీర్ఘకాలం తర్వాత గవర్నర్ ఆ ఫైలుపై ఆమోదముద్ర వేశారు. దానితో ఇక కేటీఆర్ విచారణ, ఆ తర్వాత అరెస్టే తరువాయి అని స్పష్టమయిపోయింది.

బీఆర్ఎస్ హయాంలో ఫార్ములా ఈ-రేసింగ్ వ్యవహారంలో, కేసీఆర్ సర్కారు అడ్డగోలు నిర్ణయాలు తీసుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం అనుమానిస్తోంది. ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే మున్సిపల్ శాఖ నుంచి, 50 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని నిర్ధారించింది. నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థలను చెల్లింపులు జరగడాన్ని గుర్తించిన ప్రభుత్వం.. ఈ కుంభకోణంపై ఏసీబీ విచారణకు ఆదేశించింది.

దానితో ఏసీబీ అందుకు బాధ్యులైన ఇద్దరు ఐఏఎస్ అధికారులను ఏసీబీ విచారించింది. అయితే తాము కేటీఆర్ ఆదేశాల మేరకే నిధులు విడుదల చేశామని, వారు విచారణలో వెల్లడించారు.

ఆ విషయాన్ని ఏసీబీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదిక సమర్పించింది. కేటీఆర్‌ను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని అభ్యర్థించింది. దానితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గవర్నర్ అనుమతి కోరుతూ లేఖ రాశారు.

దాన్ని చాలాకాలం పెండింగ్‌లో పెట్టిన గవన్నర్, తాజాగా న్యాయనిపుణుల అభిప్రాయం కోరారు. వారు కేటీఆర్‌ను విచారించవచ్చని నివేదిక ఇవ్వగా, ఆ ఫైలుపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సంతకం చేశారు. దానితో కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీకి మార్గం సుగమం అయింది. ఆ మేరకు ఒకటిరెండురోజుల్లో కేటీఆర్‌కు నోటీసులిచ్చేందుకు ఏసీబీ సిద్ధమవుతోంది. విచారణ సందర్భంలోనే, కేటీఆర్‌ను అరెస్టు చేసేందుకు దాదాపు రంగం సిద్ధమయినట్లే.

తనపై విచారణ, అరె స్టుకు అటు కేటీఆర్ సైతం మానసికంగా సిద్ధంగానే ఉన్నట్లు కనిపిస్తున్నారు. జైల్లో యోగా చేసి పూర్తి ఫిట్‌నెస్‌తో బయటకు వచ్చి, అధికారంలోకి వస్తామని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

## కల్తీ నెయ్యిపై రంగంలోకి సిట్

(మొదటిపేజీ తరువాయి..)

జంతుకళేబరాలూ లేవు' పేరుతో ప్రత్యేక కథనం వెలువరించిన సంగతి తెలిసిందే. అసలు కొండ కింద ఏఆర్ డెయిరీ లారీలను ఎన్ని ఆపారు? అందులో ఎన్ని లారీలను పైకి అనుమతించారు? ఎన్ని వెనక్కి పంపించారు? ఎన్ని టెస్టులకు పంపించారన్న అంశంపై సిట్ విచారించాల్సిన అవసరం ఉందని ఆ కథనంలో పేర్కొంది. అదేవిధంగా టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తున్న కెఎంఎఫ్ నెయ్యిని కూడా పరీక్షలకు పంపిస్తున్నారా? లేదా? జగన్ హయాంలో బోర్డు సభ్యులుగా పనిచేసి, పర్చేజింగ్ కమిటీలో ఉన్న ఇప్పటిమంత్రి పార్ధసారథి, టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని కూడా సిట్ విచారిస్తుందా? లేదా? అన్న అంశాలపై 'మహానాడు'లో వార్తా కథనం వెలువడిన విషయం తెలిసిందే. దానితో రంగంలోకి దిగిన సిట్ టీటీడీ ఈఓతో భేటీ అవడం గమనార్హం.

## పోలీసుల అదుపులో ఎంపీ అవినాష్ రెడ్డి

కడప: జిల్లాలోని పులివెందుల నియోజకవర్గం వేములలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. తహశీల్దార్ ఆఫీస్‌కు వెళ్తున్న అవినాష్‌ను అడ్డుకుని పులివెందులకు తరలించారు. దీంతో పోలీసులు, వైసీపీ కార్యకర్తల



మధ్య వాగ్వాదం.. తోపులాటకు దారి తీసింది. సాగునీటి సంఘాల ఎన్నికలపై మాట్లాడేందుకు తాహశీల్దారు కార్యాలయానికి వెళ్లేందుకు అవినాష్ రెడ్డి ప్రయత్నించారు. అవినాష్ రెడ్డి వెళ్తే గొడవలు జరుగుతాయని ఉద్దేశంతో ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. వెంటనే అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకొని పులివెందులకు తరలించారు.

## అర్జున్ అరెస్ట్ ప్రభుత్వ తొందరపాటు చర్య

### - మాజీ మంత్రి బొత్స



తాడేపల్లి: అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం ద్వారా ప్రభుత్వం తొందరపాటు చర్యకు పాల్పడిందని వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. గతంలో గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట జరిగి పలువురు చనిపోయారని, ఆ ఘటనకు ఎవర్ని బాధ్యులుగా చేశారని ప్రశ్నించారు. సున్నితమైన అంశాల్లో చర్యలు తీసుకునేటప్పుడు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఆలోచించి అడుగేయాలని హితవు పలికారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మహిళ మృతి చెందడం బాధాకరమని, కానీ అధికారంలో ఉన్నవాళ్లు సంయమనం పాటించాలని సూచించారు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యం ఉందని భావిస్తున్నట్టు బొత్స అభిప్రాయం వ్యక్తం చేశారు





# ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు

- కలిసికట్టుగా ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేద్దాం
- అంతిమంగా ఆంధ్రామోడల్ ఎడ్యుకేషన్ ప్రభుత్వ లక్ష్యం
- మౌలిక వసతులు హార్డ్ వేర్... ఉపాధ్యాయులు సాఫ్ట్ వేర్
- ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో మంత్రి నారా లోకేష్

అమరావతి, మహానాడు: ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు అమలుచేయాలని నిర్ణయించామని, ఇప్పుడు అమలుచేయలేక పోతే రాబోయే పదేళ్లలో ప్రభుత్వ విద్యావ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జీవో 117 రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, 100 రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలపై ఉపాధ్యాయ సంఘాలతో లోకేష్ శుక్రవారం ఉండవల్లి నివాసంలో నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక గత ఆరునెలలుగా లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి సారించాం. ఇందులో భాగంగా పాఠశాల విద్య ఉన్నతాధికారులు ప్రతివారం ఉపాధ్యాయ సంఘాలతో సమస్యలపై నిరంతరం చర్చలు జరుపుతున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా మావద్ద పరదాలు ఉండవు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలంతా ప్రజలకు అందుబాటులో ఉంటారు. సంస్కరణల అమలులో కొన్ని పొరపాట్లు జరిగితే సంబంధిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి వెనకాడం. అపార్ ఐడి నమోదు 70శాతం పూర్తయ్యాక కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చాయి. వాటి పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుతూ వస్తోంది. డ్రాపవుట్స్ కూడా పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పుడు సంస్కరణలు అమలుచేయడం అనివార్యం. ముఖ్యంగా ముస్లిం కుటుంబాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. ఫలితాల విషయంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు స్కూళ్లతో పోటీపడాలి. ఇందులో భాగంగా ఇటీవల మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించాం. ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నదే మా ఉద్దేశం.

ఇందుకు అనుగుణంగా విధివిధానాలు రూపొందిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి లోకేష్ సూచించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు సూచనల మేరకు బాలల్లో నైతిక విలువలు, మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందిస్తామని చెప్పారు. విధినిర్వహణలో మృతిచెందిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపడతాం.

### ప్రభుత్వ విద్య బలోపేతానికి సహకరించండి

సంస్కరణల అమలులో భాగంగా ప్రతి స్కూలుకు మౌలిక వసతులు, లెర్నింగ్ అవుట్ కమ్స్ పై స్టార్ రేటింగ్ ఇస్తున్నాం. 20మంది కన్నా తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు 30శాతం ఉన్నాయని మంత్రి లోకేష్ తెలిపారు. 300 పాఠశాలల్లో జీరో అడ్మిషన్లు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు మీ వంతు సహకారం అవసరం. దీనిపై జిల్లా కలెక్టర్లకు కూడా ర్యాంకింగ్ ఇచ్చాం. మౌలిక వసతులు మెరుగ్గా ఉన్నచోట ఫలితాల్లో వెనుకబడి ఉండటం, సరైన వసతులు లేని చోట ఫలితాలు మెరుగ్గా ఉండటం గమనించాం. రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ ప్రతి పాఠశాలలో మౌలిక వసతులతోపాటు స్పోర్ట్స్, డిజిటల్ లైబ్రరీ, ల్యాబ్స్ వంటి సౌకర్యాలను కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నాం.

సర్కారు విద్యలో ఎక్కడ లోపాలున్నాయో తెలుసుకొని సరిదిద్దుదాం. నేను యువగళం పాదయాత్ర చేసే సమయంలోనే జిఓ 117 తో ఏర్పడిన విపరిణామాలు నా దృష్టికి వచ్చాయి. చిన్నపిల్లలు నాలుగైదు కిలోమీటర్ల నుంచి పాఠశాలలకు రావడం కష్టం. అందుకోసం ఆ జిఓను రద్దుచేసి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాం.

ఉపాధ్యాయులపై అనవసరమైన యాప్ ల భారం తగ్గించాం. ఇంకా అమలులో ఉన్న నాన్ అకడమిక్ యాప్ ల బాధ్యతను తొలగించే అంశాన్ని పరిశీలిస్తాం. మౌలిక సదుపాయాలు హార్డ్ వేర్ అయితే టీచర్లు సాఫ్ట్ వేర్ లాంటి వారు. రాబోయే అయిదేళ్లలో ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ మా లక్ష్యం. ఉపాధ్యాయుల సహకారంతోనే అది సాధ్యమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అశోక్ బాబు, వేపాడ చిరంజీవి పాల్గొన్నారు.

### ఫలితాల సాధనే లక్ష్యంగా పనిచేయాలి

పాఠశాల విద్యశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ... మంత్రి లోకేష్ బాధ్యతలు చేపట్టాక తమతో ఒక్క ప్రభుత్వ స్కూలు మూతపడకూడదు, ఒక్క టీచర్ తగ్గకూడదని స్పష్టంగా ఆదేశించారు. ఇది మంత్రి లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనం. ఫలితాల సాధన, హాజరుశాతం పెంపుదలకు ఉపాధ్యాయులు కృషిచేయాలి. గతంలో ప్రతి హెడ్ మాస్టర్ తమ పరిధిలోని గ్రామంలో బడిఈడుకు వచ్చిన పిల్లల సమాచారంతో సెన్సస్ రిజిస్టర్ నిర్వహించేవారు. మళ్లీ ఆ విధానాన్ని తీసుకువస్తే తల్లిదండ్రులను చైతన్యవంతం చేసి ఎన్ రోల్ మెంట్ పెంచడానికి ఆస్కారమేర్పడుతుందని అన్నారు.

పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు మాట్లాడుతూ... మంత్రి లోకేష్ ఆదేశాలతో సమస్యలపై గత ఆరునెలలుగా ఉపాధ్యాయ సంఘాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నాం. బదిలీలు, ప్రమోషన్లు ఎలా ఉండాలనే అంశంపై సంఘాల అభిప్రాయం తీసుకున్నాం. వారి సూచనలతో బదిలీల కోసం ప్రత్యేక యాప్ రూపొందించాం.

పూర్తి పారదర్శకంగా ఏప్రిల్, మే నెలల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తిచేస్తాం. ప్రతిక్లాసుకు ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి నాలుగైదు గ్రామాలకు ఒక మోడల్ స్కూలు ఏర్పాటు చేసేలా కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మెరుగైన ఫలితాల కోసం వందరోజుల పాఠ్యప్రణాళికను పకడ్బందీగా అమలుచేయాలని కోరారు. స్కావెంజర్స్ జీతాల విషయంలో ఉపాధ్యాయ సంఘాల సూచనను పరిశీలిస్తామని సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు.

### పదోన్నతులకు అవకాశం కల్పించండి

సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ... 20 ఏళ్లు సర్వీసు పూర్తిచేసిన సెకండరీ టీచర్ కేవలం స్కూల్ అసిస్టెంట్, హెచ్ ఎం పదోన్నతితోనే ఆగిపోతున్నారు, లెక్చరర్లు, డివైఇఓ వంటి ప్రమోషన్లు కల్పించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఇటీవల నిర్వహించిన డివైఈఓ పోస్టుల భర్తీకి సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఆకస్మిక తనిఖీల్లో ఉపాధ్యాయుల తొలి తప్పిదానికే తీవ్రమైన చర్యలు అమలుచేస్తున్నారని, ఈ విషయంలో పట్టువిడుపుతో వ్యవహరించాలని సూచించారు. 100రోజుల ప్రణాళికలో ఆదివారాలను మినహాయించాలని విన్నవించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ తగ్గిపోవడానికి గత ప్రభుత్వం 117 జిఓ తేవడం ప్రధాన కారణమని అన్నారు.

నాలుగైదు గ్రామాలకు కలిపి ఏర్పాటుచేసే మోడల్ స్కూలుకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో తెలుగుమీడియం అమలుచేయాలని, యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్సఫర్లకు అనుమతి ఇవ్వాలని విన్నవించారు. స్పోర్ట్స్‌ను ప్రోత్సహించేందుకు రూరల్ స్కూళ్లకు పిఇటిలను నియమించాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సావదానంగా ఆలకించిన మంత్రి లోకేష్ ఉపాధ్యాయుల సమస్యలను కేటగిరైజేషన్ చేసి పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎల్.సాయిశ్రీనివాస్, ఎం.రఘునాథరెడ్డి (ఎస్టియు ఎపి), ఎజిఎస్ గణపతిరావు, ఎ.ప్రకాశరావు (ఆప్టా), ఎం.కృష్ణయ్య, ఎఎం గిరిప్రసాద్ (పిఆర్ టియు), ఎం.వెంకటేశ్వర్లు, కెవిఎస్-ఎస్ ప్రసాద్ (యుటిఎఫ్), పివి రమణ, వి.శ్రీనివాసరావు (ఎపిహెచ్ఎంఎ), జి.హృదయరాజు, ఎస్ చిరంజీవి (ఎపిటిఎఫ్ 1938), సిహెచ్ మంజుల, కె.భానుమూర్తి (ఎపిటిఎఫ్), ఎస్ బాలాజీ, జివిసత్యనారాయణ (ఎపియుఎస్), పి.అశోక్ కుమార్, జి.సుధీర్ (వైఎస్ఆర్ టిఎ) తదితరులు పాల్గొన్నారు.









జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 14, డిసెంబర్ 2024



## 'సంబరాల ఏటిగట్టు'తో తేజ్ ఊచకోత
# ఎలా ఉంటుందో చూస్తారు: రామ్ చరణ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ యాక్షన్-ప్యాక్డ్ ఇంటెన్స్ రోల్‌లో కనిపించనున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ "కార్నేజ్" టీజర్‌ను లాంచ్ చేశారు. కార్నేజ్ వీడియో సాయి దుర్గ తేజ్ విధ్వంసక, ఇంటెన్స్ క్యారెక్టర్ కు స్నీక్ పీక్ అందిస్తోంది. రామ్ చరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్నేజ్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఈ చిత్రానికి (సంబరాల ఏటిగట్టు) అనే పవర్ ఫుల్ టైటిల్ ని ఖరారు చేశారు. టైటిల్ ని కార్నేజ్ వీడియో ద్వారా రివీల్ చేశారు. ఇది శక్తివంతమైన, విభిన్నమైన వాయిస్‌ఓవర్స్ తో ఓపెన్ అయ్యింది.

కార్నేజ్ లాంచ్ ఈవెంట్ లో రామ్ చరణ్ మాట్లాడుతూ.. వేదికపై ఉన్న డైరెక్టర్స్, యాక్టర్స్, ప్రొడ్యూసర్స్ కి, అలాగే మేము ఎంతగానో గుండెల్లో పెట్టుకొని ప్రేమించేమా అభిమానులందరికీ పేరుపేరునా నమస్కారం. ముందుగా తేజ్ కి కంగ్రాచ్యులేషన్స్. ఒక ఫైటర్ లా ఈ టెన్ ఇయర్స్ ని పూర్తి చేశాడు. ఇది బ్యూటిఫుల్ జర్నీ. తేజ్ ఒక మంచి యాక్టర్ మాత్రమే కాదు మంచి వ్యక్తి. అది మీ అందరికీ తెలుసు. తను ఒక మంచి తమ్ముడు, మంచి అన్నయ్య, మంచి కొడుకు, మంచి మేనల్లుడు. తను ప్రతి క్యారెక్టర్ కి తపన పడతాడు. కష్టపడతాడు. మీ అందరి సపోర్ట్ వల్లే తను ఇక్కడ ఉన్నాడు. తేజు ఇక్కడ ఎలా నిలిచి ఉండటానికి కారణం అభిమానుల బ్లెస్సింగ్స్. ఇది తనకి పునర్జన్మ. ఈ జన్మ అభిమానులే ఇచ్చారు. అంత పెద్ద యాక్సిడెంట్ తర్వాత తేజు మళ్లీ ఇక్కడ నిల్చున్నాడు అంటే తిను మా తేజ్ కాదు మీ తేజు. మీ అందరికీ తేజ్ తరఫున, మా విజయ అక్క తరపున పేరుపేరునా ధన్యవాదాలు. ఇది తేజుకి 18 ఫిల్మ్. సంబరాల ఏటిగట్టు. అందరికీ ఒకటే మాట చెబుతున్నా. తేజు ఊచకోత ఎలా ఉంటుందో ఈ సినిమాతో చూడబోతున్నారు అన్నారు.

## 'బచ్చలమల్లి' మంచి ఫ్యామిలీ ఎమోషనల్
# యాక్షన్ డ్రామా: నిర్మాత రాజేష్ దండా

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. సామజవరగమన,



ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

### బచ్చలమల్లి కథ ఎప్పుడు విన్నారు? ఈ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?

ఇట్లు మారేడుమిల్లి సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు బచ్చులపల్లి కథ విన్నాను. కథ వినగానే బాడీలో ఒక ఎనర్జీ క్రియేట్ అయింది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ యాక్షన్ డ్రామా. నా మైండ్‌లో ఈ కథ ఉండిపోయింది. ఎక్కడికి వెళ్లినా ఈ కథే గుర్తుకొచ్చేది. నరేష్ గారికి కథ చాలా నచ్చింది. అయితే అప్పటికి నరేష్ వేరే సినిమాలు కమిట్ అవ్వడం వల్ల ఆయన కోసం రెండేళ్లు వెయిట్ చేసి ఈ సినిమా చేశాం. బచ్చులమల్లి క్యారెక్టర్ డ్రివెన్ సినిమా. 1980లో జరిగే కథ.

### ఇది రియల్ లైఫ్ స్టోరీనా?

మా డైరెక్టర్ ది తుని. అదే ఊర్లో బచ్చులపల్లి అనే ఒక వ్యక్తి ఉన్నారు. కేవలం ఆయన పేరుని మాత్రమే ఈ సినిమా కోసం తీసుకున్నాం. ఇది ఫిక్షనల్ స్టోరీ. రామ్ చరణ్ కి రంగస్థలం ఎలానో నరేష్ గారికి బచ్చులపల్లి అలాంటి సినిమా అవుతుంది. మంచి మంచి కథలు నన్ను వెతుక్కుంటూ వచ్చాయి. అది నా అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా అద్భుతంగా వచ్చింది. సినిమా చూసి ఇది నరేష్ 2.0 అని ఫీల్ అవుతారు.

### బచ్చలపల్లి ఎలాంటి కథ?

లైఫ్ లో తప్పులు చేయొచ్చు. కానీ సరిదిద్దుకోలేని తప్పులు చేస్తే ఎలా ఉంటుందో బచ్చులపల్లి చూపించాం. మూర?త్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్ ఇది. సినిమాలో ఎమోషన్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. డైరెక్టర్ సుబ్బు చాలా కసితో సినిమా చేశాడు. చాలా హార్డ్ వర్క్ చేశారు. మళ్ళీ మళ్ళీ తనతో వర్క్ చేయాలని వుంది. మా బ్యానర్ లో తను వన్ అఫ్ ది బెస్ట్ డైరెక్టర్.

### మీ సినిమాలన్నిటికీ చాలా మంచి పేరు వచ్చింది. కథల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?

నేనొక ఆడియన్ గానే కథ వింటాను. ఫస్ట్ అఫ్ ఎక్సయిట్ చేస్తేనే సెకండ్ హాఫ్ వింటాను. ఒకే తరహాలో కాకుండా డిఫరెంట్ డిఫరెంట్ సబ్జెక్టులు చేయాలని భావిస్తాను. నా సినిమాలు మీరు గమనిస్తే ఒక దానికి ఒకటి పోలిక లేకుండా అన్ని డిఫరెంట్ జోనర్స్‌లో ఉంటాయి.

### విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ గురించి?

ఈ సినిమాలో విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ వన్ అఫ్ ది హైలెట్. పాటలు ఇప్పటికే జనాల్లోకి వెళ్ళాయి. సినిమా చూసిన తర్వాత ఇంకా బాగా కనెక్ట్ అవుతారు. బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా చేశారు. ఆర్ఆర్ తో నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు.



# 'సంక్రాంతికి వస్తున్నాం' నుంచి క్లాసిక్ కాప్ లుక్

విక్టరీ వెంకటేష్ చాలా సినిమాల్లో పోలీసు పాత్రలు పోషించినప్పటికీ ఆయన హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' లో క్యారెక్టర్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. సినిమాలోని మేజర్ పార్ట్ ఎక్స్ పోలీసుగా, ఫ్యామిలీ మ్యాన్ గా కనిపించనున్నారు.

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ రోజు, వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా, మేకర్స్ సెకండ్ సింగిల్- మీను ప్రోమో రిలీజ్ చేశారు. ప్రోమోలో వెంకటేష్ తన ఎక్స్ లవర్ మీను (మీనాక్షి చౌదరి)ని సరదాగా ఆటపట్టిస్తూ, అతని భార్య (ఐశ్వర్య రాజేష్) కూడా ఉల్లాసంగా ఉండే ఇంటి వేడుకను ప్రజెంట్ చేసింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ ఇద్దరూ సాంప్రదాయ దుస్తులలో కనిపిస్తుండగా, మీనాక్షి ట్రెండీ ఎటైర్ కనిపిస్తుంది. స్టైలిష్ కాప్‌గా వెంకటేష్ అద్భుతమైన ట్రాన్స్ ఫర్మేషన్ ప్రోమోలో వండర్ ఫుల్ మూమెంట్. ఖాకీ యూనిఫామ్‌లో సన్ గ్లాసెస్‌తో ధరించి, వెంకటేష్ క్లాసిక్ కాప్ లుక్ లో కనిపించారు.

## డ్రింకర్‌సాయి లిరికల్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు



లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "డ్రింకర్ సాయి" సినిమా నుంచి 'డ్రింక్కు, డ్రింక్కు, డ్రింక్కు..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'డ్రింక్కు, డ్రింక్కు, డ్రింక్కు..' లిరికల్ సాంగ్ ను శ్రీ వసంత్ మంచి బీట్ తో కంపోజ్ చేయగా, చంద్రబోస్ క్యాచీ లిరిక్స్ అందించారు. రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్ గా పాడారు.



### రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో 'మర్దానీ3' అనౌన్స్‌మెంట్

రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన బ్లాక్ బస్టర్ చిత్రం 'మర్దానీ'. ఈ సినిమా విడుదలై 10 ఏళ్లు అవుతుంది. 2014లో ఈ చిత్రం విడుదలైంది. 2019లో దీనికి సీక్వెల్‌ను రూపొందించారు.

ఈ రెండు చిత్రాలు సూపర్ హిట్ చిత్రాలుగా బాక్సాఫీస్ దగ్గర రాణించాయి. అలాగే ఈ సినిమాల కంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయ్యింది. నేటికి మర్దానీ2 రిలీజ్ యానివర్సరీ సందర్భంగా మర్దానీ3కి సంబంధించిన మేకింగ్ వీడియోను యష్‌రాజ్‌ఫిల్మ్స్ విడుదల చేసింది. ఇందులో రాణి ముఖర్జీ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ శివానీ శివాజీ రాయ్ పాత్రలో నటించారు. రాణి ముఖర్జీ గురించి మన ప్రేక్షకులకు ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోన్న మర్దానీ ఫ్రాంచైజీలను ప్రేక్షకులకు ఎంతో గొప్పగా ఆదరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాణి ముఖర్జీ మాట్లాడుతూ "2025 ఏప్రిల్ నుంచి మర్దానీ3 చిత్రానికి సంబంధించిన షూటింగ్‌ను ప్రారంభించబోతున్నామని తెలియజేయటానికి ఎంతో సంతోషంగా ఉంది. పోలీస్ డ్రెస్ వేసుకుని ఓ అద్భుతమైన పాత్రను చేయటం నాకెప్పుడూ ప్రత్యేకమనే చెప్పాలి. ఈ పాత్రను చేయటం ద్వారా మీ నుంచి నాకు అపరిమితమైన ప్రేమాభిమానాలు లభించాయి. మర్దానీ3 సినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటం ఎంతో గర్వంగా ఉంది.



## విక్రమ్ కొత్తచిత్రం
# అనౌన్స్‌మెంట్

వెర్సటైల్ హీరో చియాన్ విక్రమ్, మండేలా, మావీరన్ చిత్రాలతో ప్రశంసలు అందుకునన్న క్రియేటివ్ డైరెక్టర్ మడోన్ అశ్విన్‌తో కొలాబరేట్ అవుతున్నారు. ఈ చిత్రానికి చచియాన్63 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు, శాంతి టాకీస్ ప్రొడక్షన్ నంబర్ 3 గా నిర్మాత అరుణ్ విశ్వ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అఫీషియల్ గా అనౌన్స్ చేశారు, ఈ కొలాబరేషన్ అశ్విన్ క్రియేటివిటీ, విక్రమ్ పవర్ హౌస్ పెర్ఫార్మెన్స్ బ్లెండ్ చేసి మరపురాని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించనుంది. మడోన్ అశ్విన్ విక్రమ్ కు సరిపోయే సబ్జెక్ట్ తో సరికొత్త అవతార్‌లో చూపించబోతున్నారు. ఈ చిత్రం త్వరలో ప్రారంభమవుతుంది. నిర్మాత అరుణ్ విశ్వ మాట్లాడుతూ.. "దేశంలోని అత్యుత్తమ నటులలో ఒకరైన చియాన్ విక్రమ్ సర్‌తో కలిసి మా ప్రొడక్షన్ నంబర్ 3ని ప్రకటించడం మాకు చాలా సంతోషంగా వుంది. అతని ప్రయాణం ఎందరికో స్ఫూర్తినిస్తుంది. మనకు ఎన్నో చిరస్మరణీయమైన పాత్రలు, సంచలనాత్మక చిత్రాలను అందించిన నటుడితో చేతులు కలపడం మాకు గౌరవం.



## స్ట్రీమింగ్‌కు రెడీ అయిన "హరికథ"

సరికొత్త కంటెంట్ ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్ కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ "హరికథ" అనే మరో సరికొత్త వెబ్ సిరీస్ ను తీసుకొచ్చింది. హాట్ స్టార్ స్పెషల్స్ గా ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. "హరికథ" వెబ్ సిరీస్ ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. మ్యాగీ "హరికథ" సిరీస్‌కు దర్శకత్వం వహించారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మైథాలజీ టచ్ తో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కిన "హరికథ" వెబ్ సిరీస్‌లో వైవిధ్యమైన కథా కథనాలు, యాక్షన్ ఎపిసోడ్స్, సీజీ వర్క్, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్ వంటి మెయిన్ లీడ్ యాక్టర్స్ పర్ ఫార్మెన్స్ హైలైట్ గా నిలుస్తున్నాయి. హాట్ స్టార్‌కు మరో సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్‌ను అందిస్తూ "హరికథ" ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144